RNI.No.APTEL/2008/27350

# సూర్యదిశ

SURIYA DISHA TELUGU DAILY
www.suriyadisha.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను...

సూర్యదిశ
RNI.No.APTEL/2008/27350
SURIYA DISHA TELUGU DAILY
www.suriyadisha.in
తెలుగు దిన పత్రిక

తెలుగు దినపత్రికలో
పని చేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు
మరియు బ్యూరో ఇన్చార్జిలు కావలెను. మండల కేంద్రాల్లో
ప్రధాన పట్టణాల్లో టౌన్ రిపోర్టర్లు నియోజకవర్గ ఇంచార్జీలు,
మరియు జిల్లా క్రైమ్ రిపోర్టర్ కావలెను.
అనుభవం, ఆసక్తితో పాటు
నిబద్ధత కలిగిన జర్న లిస్టులు కావలెను
స్క్రిప్ట్ రైటింగ్ తప్పనిసరి వచ్చి ఉండాలి
సామాజిక,రాజకీయ,ఆర్థిక, సాంస్కృతిక అవగాహన
కలిగి ఉండాలి ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఉండాలి,
కొత్తవారికి కూడా అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9533028595 - 9676850938

| నిజామాబాద్ | సంపుటి : 17 | సంచిక : 317 | బుధవారం 5 - 2 - 2025 | ఎడిటర్ : పుల్లన్నగారి సంతోష్ రెడ్డి | పేజీలు : 8 | వెల : రూ. 3/- |
|---|---|---|---|---|---|---|
| NIZAMABAD | Volume : 17 | Issue No : 317 | Wednesday,February,5,2025 | EDITOR : PULLANNAGARI SANTOSH REDDY | PAGES : 8 | RS : 3/- |

### చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో

# భారీ అగ్నిప్రమాదం

- శేషసాయి కెమికల్ పరిశ్రమలో మంటలు
- కొద్దిసేపట్లోనే పక్కనే ఉన్న పరిశ్రమలకు వ్యాపించిన వైనం
- ఘాటైన కెమికల్ పొగలతో స్థానికులు ఉక్కిరిబిక్కిరి



హైదరాబాద్, ఫిబ్రవరి 4, (సూర్య దిశ): హైదరాబాదు నగర శివార్ల లోని చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. తొలుత శేషసాయి కెమికల్ పరిశ్రమలో మంటలు చెలరేగాయి. కొద్దిసేపట్లోనే ఆ మంటలు పక్కనే ఉన్న మహాలక్ష్మి రబ్బర్ కంపెనీకి విస్తరించాయి.
దాంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. రసాయనాల కారణంగా ఘాటైన పొగ వెలువడింది. స్థానికులు ఆ వాయువులు పీల్చడంతో తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు.





### వికసిత భారత్ తమ

2వ పేజీలో...

# దృఢసంకల్పం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4 : రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు.

- ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంలో ఇదే స్పష్టం చేశాం
- రాబోయే 25 ఏళ్ల కాలానికి ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పాం
- తప్పడు హామీలతో ప్రజలను మోసం చేయడం లేదు
- కొందరు సెల్ఫీలు దిగుతూ.. అద్దాల మేడల్లో ఉంటారు
- ప్రతి రూపాయి గ్రామానికి చేరుకునేలా చూస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి మోడీ సమాధానం




### నేడు కుంభమేళాకు

# ప్రధాని మోడీ..

న్యూ ఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాను సందర్శించనున్నారు. ప్రతిపాదిత షెడ్యూల్ ప్రకారం మోదీ ఉదయం 10:30 గంటలకు ఫిబ్రవరి 5న ప్రయాగరాజ్‌కు చేరుకుంటారు. ఆ క్రమంలో ప్రధాని మహాకుంభమేళాను సందర్శించే సమయంలో ప్రత్యేక పూజలతోపాటు పవిత్ర స్నానం చేయనున్నారని తెలుస్తోంది.




### పార్టీ మారిన ఎమ్మెల్యేకు

# షాక్

### సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 4, (సూర్య దిశ): పార్టీ మారిన ఎమ్మెల్యేకు షాక్ తగిలింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

2వ పేజీలో...



### కులగణన సర్వేపై సభలో

2వ పేజీలో...

# వాడీవేడి చర్చ

- బిసిలకు పథకాల్లో లబ్ది చేకూర్చాలన్నదే లక్ష్యం
- పార్టీ పరంగా స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం
- విపక్ష పార్టీలు ఇందుకు సిద్దంగా ఉన్నాయా చెప్పాలి
- దేశంలోనే తొలిసారిగా కులగణన సర్వే చేపట్టాం
- నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి
- కులగణన సర్వేపై రాజకీయాలు చేయొద్దన్న మంత్రి పొన్నం

హైదరాబాద్, ఫిబ్రవరి 4, (సూర్య దిశ) బిసి కులగణన సర్వేపై తెలంగాణ అసెంబ్లీలో వాడీ వేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను సీఎం రేవంత్‌రెడ్డి తిప్పికొట్టారు. భారాస నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదని నిలదీశారు. ఇలా పాల్గొనని నేతలకు సభలో మాట్లాడే అర్హత లేదన్నారు. వారికి మైక్ ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు. 'కులగణన సర్వే 50 రోజులు జరిగితే .. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ భాజపా ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదు. సర్వేలో భూమి వివరాలు చెప్పాలని ఫామ్‌లో ఒక కాలమ్ ఉంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎవరూ సమాచారం ఇవ్వలేదు. 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొంటే.. ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ భూముల వివరాలు ఇచ్చారు. కానీ, భూముల వివరాలు అడగ్గానే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు భయపడి సర్వేలో పాల్గొనలేదు' అని అన్నారు. గత ప్రభుత్వం సమగ్రసర్వే నివేదికను ఎందుకు బయటపెట్టలేదోచెప్పాలన్నారు. దానిని పబ్లిక్డొమైన్‌లో ఎందుకు పెట్టలేదన్నారు. ఆనాడు అధికా రికంగా అసెంబ్లో ఎందుకు పెట్టలేదని బిఆర్ఎస్‌ను నిలదీసారు. ఇదే సందర్భంలో రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ అవసరం కనుక అసెంబ్లీలో తీర్మానం చేసినా లాభం లేదన్నారు. అందుకే పార్టీ పరంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పక్షాన బీసీలకు 42శాతం సీట్లు ఇస్తాం అని ప్రకటించారు. అన్ని పార్టీలు దీనికి కట్టుబడి ఉంటాయా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో బీసీలకు మేం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడి నుంచి మాట తీసుకున్నా. అన్ని పార్టీలు బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వాలి.





### నేడు ఢిల్లీ అసెంబ్లీ

# ఎన్నికలు

- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆప్ పోరాటం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4 : బుధవారం ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఢిల్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు బుధవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

2వ పేజీలో...





### రోడ్డు ప్రమాదంలో..

# మహిళ ఎస్సై మృతి

- ఎదురుగా వచ్చిన బైక్‌ను తప్పించబోయి చెట్టును ఢీ కొట్టిన ఎస్సై కారు
- ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందిన ఎస్సై కొక్కుల శ్వేత
- గొల్లపల్లి నుంచి జగిత్యాల వైపు వెళుతున్న సమయంలో ప్రమాదం
- ప్రస్తుతం జగిత్యాల పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పనిచేస్తున్న శ్వేత

జగిత్యాల జిల్లా: ప్రతినిధి ఫిబ్రవరి04. (సూర్య దిశ): జగిత్యాల జిల్లాలో మంగళవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. చిల్వకోడూరు వద్ద ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి కారు ఓ చెట్టును ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న మహిళా ఎస్సై కొక్కుల శ్వేత మృతి చెందింది. గొల్లపల్లి నుంచి జగిత్యాల వైపు వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో బైక్‌పై వెళుతున్న వ్యక్తి కూడా మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. దాంతో ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం కోసం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా, శ్వేత ప్రస్తుతం జగిత్యాల పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో పనిచేస్తున్నారు.



2వ పేజీలో...

### కేంద్రానికి కులగణన

# దారి చూపిస్తుంది

- అన్ని రాష్ట్రాలలోనూ సర్వేకు వత్తిళ్లు
- కుల గణనతో బిసి, ఎస్సీ, మైనార్టీలకు న్యాయం
- సుప్రీం కోర్టు సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ లు
- మీడియాకు వివరాలు అందించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 4, (సూర్య దిశ) తెలంగాణలో కులగణన కేంద్రానికి దారి చూపిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం సందర్భంగా మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. 56 శాతం బీసీలు, 17.5 శాతం ఎస్సీలు మొత్తం 73.5 శాతం ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రధానిపై కూడా ఒత్తిడి పెరుగుతుందని.. కులగ ణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ నుంచి ఇస్తున్నామని తెలిపారు. సభలో ప్రవేశపెట్టే డాక్యుమెంట్ భవిష్యత్‌లో ఎపుడైనా రిఫరెన్స్ డాక్యుమెంట్ అవుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు...

హైదరాబాద్, ఫిబ్రవరి 4, (సూర్య దిశ) మాటల మాంత్రికుడు కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అవుతానంటున్నారు. పబ్లిక్ మీటింగ్ పెట్టి మరీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానంటున్నారు. మనం కొడితే మామూలుగా ఉండదని సినీ డైలాగులు చెప్పి ఫాంహౌస్‌కి వచ్చిన కేడర్తో తెగ చప్పట్లు కొట్టించుకుంటున్నారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి ప్రజాక్షేత్రంలో కనిపించడం మానేశారు. అప్పుడప్పుడు ఆయన మాట్లాడిన వీడియోలను పార్టీ నేతలు విడుదల చేయడమే గాని.. బడ్జెట్ సమావేశాల రోజున తప్ప కేసీఆర్ బయట కొచ్చింది లేదు. అట్లాంటిదిప్పుడు నెలాఖరులో బహిరంగ సభ అంటున్నారు. ఆయన ఫాంహౌస్ స్టేట్‌మెంట్‌పై గులాబీ శ్రేణుల్లోనే నమ్మకం కనిపించడం లేదంట. ఈ సారైనా సార్ మాట నిలబెట్టుకుంటారా అని పార్టీ కేడర్ తెగ చర్చించుకుంటుందంట.మన కొడితే దెబ్బ ఎంతగట్టిగా ఉంటుందో అధికార పార్టీకి చూపిద్దాం..




### కేసీఆర్ పై కేడర్‌లో..

# తగ్గుతున్న విశ్వాసం..?

సూర్యదిశ SURIYA DISHA

బుధవారం 5 - 2 - 2025
Wednesday,February,5,2025

# వికసిత భారత్ తమ ధృడసంకల్పం



రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పద్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, 'మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్య్రం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచిందని మోదీ అన్నారు. 'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 2కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి

మొదటిపేజీ తరువాయి...

ఉంటామని చెప్పారు. 'ప్రజల సొమ్ము ప్రజల చేతికే' అనేది మా నినాదం. డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం. పది కోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం. ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో తరచూ రూ.లక్షల కోట్ల అవినీతిపై రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలే లేవు. మా హయాంలో మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడంతో జనం లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుతో రోగులకు ఎంతో మేలు జరిగిందన్నారు. మా హయాంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించలేదు.. దేశాభివృద్ధికి వినియోగించాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ తయారవుతోంది. మే అధికారంలోకి రాకముందు ఎల్ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది. మా ప్రభుత్వం రాగానే ఎల్ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. దీని ద్వారా దేశ ప్రజలకు రూ.20వేల కోట్లు ఆదా అయింది. మా పాలన బాగుండటం వల్లే మళ్లీ గెలుస్తున్నాం. హరియాణాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. మహారాష్ట్రలోనూ తిరిగి అధికారంలోకి వచ్చాం'అని ప్రధాని వివరించారు. అలాగే ప్రధాని తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, కేజ్రీవాల్‌పై పరోక్ష విమర్శలు గుప్పించారు. రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పరోక్షను ప్రస్తావిస్తూ, పేదల గుడిసెల్లో ఫోటో సెషన్లతో సరదాగా గడిపేవారికి పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతూ చేసే ప్రసంగాలు బోర్‌గానే ఉంటాయని అన్నారు. కొందరు నాయకులు విలాసవంతమైన షవర్లు కోరుకుంటారని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి ఇంటికి నీళ్లు ఇవ్వడంపై దృష్టిసారిస్తుందని కేజ్రీవాల్ విలాసవంతమైన శీష్ మహల్ పై పరోక్ష విమర్శలు గుప్పించారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామలకు 16 పైసలే చేరుతోందని గతంలో ఒక ప్రధాని వాపోయారని, ఢిల్లీ నుంచి గల్లీ వరకూ అప్పట్లో అదే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. అయితే ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి అందుతోందని, నగదు బదిలీతో నేరుగా ప్రజలకే సొమ్ము అందుతోందని వివరించారు. ప్రధాని ప్రసంగిస్తున్నంత సేపు అధికారపక్షం సభ్యులు చప్పట్లతో అభినందించారు.

# కేసీఆర్ పై కేడర్ లో తగ్గుతున్న విశ్వాసం..?



ఇదీ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేపదే ఇచ్చే స్టేట్‌మెంట్. ఎన్నికల్లో ఓటమి తరువాత ఆయన పెద్దగా బయటకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన దాఖలాలు లేవు. బడ్జెట్ సమావేశం రోజున మినహాయించి కనీసం అసెంబ్లీకి కూడా రాకపోవటంతో గత ఏడాది కాలంగా బీఆర్ఎస్ నేతలు సైతం కేసీఆర్ తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రజల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నప్పటికీ.. కేసీఆర్ మాత్రం ఫాంహౌస్‌కే పరిమితమవుతున్నారు.పార్టీ శ్రేణులు ఫాంహౌస్‌కి వెళ్లి కలిసినప్పుడు మాత్రం ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం.. ఇక వస్తున్నా కాసుకోండి అంటూ హెచ్చరించడం.. ఆయన మాట్లాడే వీడియోను సదరు నేతలు సోషల్ మీడియాలో విడుదల చేయడం.. ఏడాదికాలంగా పరిపాటై పోయింది. కేసీఆర్ మాత్రం బయటకు వచ్చింది లేదు. తాజాగా.. మరోసారి కేసీఆర్ ఫాంహౌస్ నుంచి డైలాగ్ వీడియో రిలీజ్ అయింది. ఫిబ్రవరి చివరిలో పెద్ద సభ పెడదాం.. కాంగ్రెస్ పాలనను గమనిస్తున్నా.. నేను దెబ్బ కొడితే గట్టిగానే కొడతా అంటూ బీఆర్ఎస్ శ్రేణుల్లో కేసీఆర్ ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు. ఈ నెలాఖరులో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని సెలవిచ్చారుకేసీఆర్ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ నేతలు సంతోషపడుతున్నప్పటికీ.. అదే సమయంలో వారిలో అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయంట.

మొదటిపేజీ తరువాయి...

ఏడాది కాలంగా ఇలాంటి విమర్శలే చేస్తూ ప్రజాక్షేత్రానికి దూరమైన కేసీఆర్ ఈ సారైనా ఆయన చెప్పిన విధంగా ఫిబ్రవరి చివరిలో బయటకు వచ్చి బహిరంగ సభలో ప్రసంగిస్తారా అన్న అనుమానం వేధిస్తుందంట. సొంత పార్టీ వారే ఆయనపై అంత అనుమాన పడుతుంటే.. మరోవైపు అధికారపక్షం నుంచి కేసీఆర్ వ్యాఖ్యలపై గట్టి రిటార్ట్‌లే పడుతున్నాయి.కొడితే తాను మామూలుగా కొట్టనన్న కేసీఆర్ వ్యాఖ్యలకు రేవంత్ కౌంటర్ ఇచ్చారు. గట్టిగా కొట్టడం సంగతి అటుంచితే.. ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకోమని సీఎం రేవంత్ సలహా ఇచ్చారు. ట్విట్టర్లో లైకులు ఎక్కువగా వచ్చాయని కేసీఆర్ చెప్పుకుంటున్నారని, దీన్ని బట్టి ఆయన మానసిక స్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు సీఎం రేవంత్ రెడ్డి.అదలా ఉంటే కేసీఆర్ తాజా వ్యాఖ్యలను బీఆర్ఎస్ శ్రేణులే విశ్వసించడం లేదంట. ఇదిగో వస్తున్నా.. అదిగో వస్తున్నా అంటూ గత ఏడాది కాలంగా ఫామ్ హౌస్‌లో నుంచి ప్రకటనలు గుప్పించి కేడర్‌లో ఉత్సాహాన్ని నింపడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాలు.. అంతిమంగా పార్టీ క్యాడర్ ను ఇబ్బందుల్లోకి నెట్టడానికి తప్ప మరెందుకూ పనికిరావడం లేదని పార్టీ శ్రేణులు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నాయి. మరోవైపు.. కేటీఆర్, హరీశ్ రావులు నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ నేతలకు అండగా ఉన్నామని భరోసా ఇస్తున్నారు. అయినా వారి మాటలను పట్టించుకోని కొందరు నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇలా బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.కేసీఆర్ వైఖరితో రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉనికే ప్రశ్నార్ధకంగా మారుతుంది . అధికారం కోల్పోతే ఇక ప్రజలతో, పార్టీతో పనిలేదా అని గులాబీ శ్రేణులే చిర్రుబుర్రులాడుతున్నాయి. కనీసం అసెంబ్లీకి కూడా హాజరుకాకపోతుండటంతో ఇక కేసీఆర్ పనిఅయిపోయింది.. రాజకీయాల్లో యాక్టివ్ కావటం కష్టమేనన్న అభిప్రాయానికి ఆ పార్టీ నేతలు వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఫిబ్రవరి చివరి వారంలో భారీ బహిరంగ సభ పెడతామని ప్రకటించారు. దానికైనా కేసీఆర్ కట్టుబడి ఉంటారా లేదా అని బీఆర్ఎస్ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.

# కేంద్రానికి కులగణన దారి చూపిస్తుంది

మొదటిపేజీ తరువాయి...

దేశంలోనే మొదటిసారి కులగణన చేసి చరిత్ర సృష్టించామని.. పకడ్బందీగా సర్వే చేసి సమాచారం సేకరించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు, మంత్రివర్గ ఉపసంఘం, ఏక సభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం వెళ్తామని తెలిపారు. ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేదన్నారు. వారిని పరిగణనలోకి తీసుకోవడం లేదని.. ప్రతిపక్ష నాయకుడు సభకు రావాలి కదా అని ప్రశ్నించారు. కులగణన రాజకీయం కోసం చేయడం లేదు ఈ డాక్యుమెంట్ ను డెడికేటెడ్ కమిషన్ తీసుకుటుందని.. కమిషన్ తగిన నిర్ణయం తీసుకొంటుందన్నారు. 88 జనరల్ సీట్లలో 30 సీట్లు బీసీలకు ఇచ్చాం, 33 శాతం సీట్లు ఇచ్చామని తమకు చిత్తశుద్ధి ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. కోర్టు ఇచ్చిన క్లిమిలేయర్ ను తిరస్కరించామని.. బీసీ రిజర్వేషన్ల పై కోర్టు ఆదేశాల మేరకు కమిషన్ వేశామన్నారు. కోర్టు ఆదేశాల మేరకే కమిషన్ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అసెంబ్లీ కి రాని వారు అసెంబ్లీ టైం గురించి మాట్లాడుతున్నారుని విమర్శించారు. ఉదయమే సభ ప్రారంభించి వెంటనే వాయిదా వేయడంపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. సమగ్ర కుటుంబ సర్వే గురించి కొంత మంది మాట్లాడుతున్నారని.. ఆ రిపోర్ట్ ఎక్కడ ఉందో కూడా తెలియదని రేవంత్ చెప్పుకొచ్చారు. సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేసారు.. ఎలా చేసారు.. ఆ రిపోర్ట్ ఎక్కడ పెట్టారో ఎవరికీ తెలియదన్నారు. మేము ఎన్నికల కోసం కులగణన చేయలేదు..అభివృద్ధి ఫలాలు అందించడం కోసమే మా తాపత్రయం అంతా.. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు ఉప ఎన్నిక గురించి మాట్లాడుతున్నారు.. సిరిసిల్ల లో కేటీఆర్ సూసైడ్ చేసుకుంటడేమో అని వ్యంగ్యంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ప్రొసీజర్ లో భాగమని రేవంత్ అన్నారు. సుప్రీంకోర్టు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయడంతో తాము ఉపఎన్నికలకు రెడీ అని కేటీఆర్ ట్వీట్ చేయడంపై రేవంత్ ఇలా స్పందించారు.

# కులగణన సర్వేపై సభలో వాడీవేడి చర్చ

మొదటిపేజీ తరువాయి...

కులగణన సర్వే డేటాను సంక్షేమ పథకాల విధానాల తయారీకి వాడతాం. 1931 నుంచి ప్రతి పదేళ్లకు ఓసారి జనగణన చేపట్టారు. 2014లో నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత ఇప్పటివరకు జనగణన జరగలేదు. 2021 నుంచి ఇప్పటి వరకు సర్వే చేయకుండా వదిలేశారు. దీనిపై బిజెపి నేతలు ప్రధాని మోడీపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదన్నారు. బలహీనవర్గాలకు వారి హక్కులు ఇవ్వడం భాజపాకు ఇష్టం లేదు. ప్రధాని మోదీ .. బలహీనవర్గాలకు ఏదైనా సాయం చేయాలను కుంటే 2021లో లెక్కించాల్సిన జనాభాను ఇంతవరకు ఎందుకు చేయలేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కులగణన సర్వే నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నివేదికలోని అంశాలను సీఎం వివరించారు. 'రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కులగణన సర్వే చేయాలని ఫిబ్రవరి 2024లో నిర్ణయం తీసుకున్నాం. కర్ణాటక, బిహార్ సహా వివిధ రాష్ట్రాల్లో జరిగిన సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాం. సర్వే నిర్వహించే విధానాలపై వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయా లు తీసుకున్నాం. దాదాపు 50 రోజుల పాటు సర్వే జరిగింది. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాలు, పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే నిర్వహించాం. రాష్ట్రంలో మొత్తంగా 1.12 కోట్ల కుటుంబాల వివరాలు సర్వే చేశాం. సర్వే ప్రకారం ఎస్సీలు 61,84,319 (17.43 శాతం), బీసీలు (ముస్లిం మైనారిటీ మినహా) 1,64,09,179 (46.25 శాతం), ఎస్టీలు 37,05,929 (10.45 శాతం), ముస్లిం మైనారిటీలు 44,57,012 (12.56 శాతం) మంది ఉన్నారు. ఈ నివేదికను సంక్షేమ విధానాల తయారీకి వినియోగిస్తాం.జనగణన కంటే పకడ్బందీగా కులగణన చేశాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికీ స్టిక్కర్ అంటించాం. ఒక ఎన్యుమరేటర్ రోజుకు 10 ఇళ్లకంటే ఎక్కువ ఇళ్లలో సర్వే చేయలేదు. 8 పేజీలతో ఉన్న ప్రశ్నపత్రంలో సమగ్ర వివరాలు నమోదు చేశాం. 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల పాటు పనిచేసి డేటా క్రోడీకరించారు. మొత్తంగా రూ. 125 కోట్లు ఖర్చు చేసి సర్వే ద్వారా సమగ్ర వివరాలు సేకరించాం. మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సర్వే చేయించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సర్వే ఆధారంగా ఆయా కులాల వారికి న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సర్వే దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. 'భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలకు ఈ సర్వే రోడ్‌మ్యాప్‌లా పనిచేస్తుంది. భావితరాలకు న్యాయం చేయడానికి సమగ్రంగా వివరాలు సేకరించాం. బలహీనవర్గాలకు న్యాయం చేయాల నే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది. బీసీలకు న్యాయం చేసేందుకు చేపట్టాల్సిన పథకాలపై విపక్షాలు సూచనలు చేయాలి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. అంతకుముందు సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ హాల్లో సుమారు 2 గంటలపాటు క్యాబినెట్ భేటీ కొనసాగింది. ఈ నివేదికలను మధ్యాహ్నం 2 గంటలకు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. క్యాబినెట్ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'దేశంలో మొదటిసారి కులగణన చేసి చరిత్ర సృష్టించాం. పకడ్బందీగా సర్వేచేసి సమాచారం సేకరించాం. కులగణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ నుంచి ఇస్తున్నాం. కులగణన విషయంలో ప్రధానిపైనా ఒత్తిడి పెరుగుతుంది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు మంత్రివర్గ ఉప సంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ముందుకెళ్తాం. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా! ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేదని వ్యాఖ్యానించారు.

# మోదీకి ట్రంప్ ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి...

అమెరికా-నిర్మిత భద్రతా పరికరాలను, ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలనుభారతదేశం కొనుగోలుచేయడం వంటి ప్రాముఖ్యతనునొక్కి చెప్పారు. ఇద్దరు నాయకులు సహకారాన్ని విస్తరించడం, లోతుగా చేసుకోవడం గురించి చర్చించారు. వారు ఇండో-పసిఫిక్, మధ్యప్రాచ్యం, ఐరోపాలో భద్రతతో సహా అనేక ప్రాంతీయ సమస్యలపై కూడా చర్చించారు. అమెరికా నిర్మిత భద్రతా పరికరాల సేకరణను భారతదేశం పెంచడం, సరసమైన ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాల వైపు వెళ్లడం వంటి ప్రాముఖ్యతను రాష్ట్రపతి నొక్కిచెప్పారు. ఈ ఏడాది చివర్లో భారతదేశం తొలిసారిగా క్వాడ్ లీడర్‌లకు ఆతిథ్యమివ్వడంతో పాటు, ప్రధాని మోదీ వైట్‌హౌస్‌పర్యటన, ఇండో-పసిఫిక్ క్వాడ్ భాగస్వామ్యం గురించి కూడా నాయకులు చర్చించారు. అమెరికా-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరియు ఇండో-పసిఫిక్ క్వాడ్ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఇరువురు నేతలు తమ నిబద్ధతను నొక్కి చెప్పారు.

# నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి...

ఈ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు రేపు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరి 10 తో ముగియనుంది. ఢిల్లీలోని 70 నియోజకవర్గాల్లో 58 జనరల్ సీట్లు కాగా.. మరో 12 ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు. మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లలో 83.49 లక్షల మంది పురుష ఓటర్లు కాగా.. 71.74 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వారిలో 20 నుంచి 29 ఏళ్ల వయస్సు గల యువ ఓటర్ల సంఖ్య 25.89

లక్షలుగా ఉంది. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల తొలిసారి ఓటేసే వారి సంఖ్య 2.08 లక్షలు. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక అవసరాలు ఉన్న వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు ప్రకటించారు. పీడబ్ల్యూడీ వర్గం నుంచి 79,430 మంది ఓటర్లు ఉన్నారు. ఇక 100 సంవత్సరాలు దాటిన ఓటర్ల సంఖ్య 830 గా ఉంది. 85 ఏళ్ల వయస్సు దాటిన ఓటర్లు 1.09 లక్షల మంది ఉన్నారు. ఢిల్లీలో ట్రాన్స్‌జెండర్ ఓటర్ల సంఖ్య 1,261 గా ఉంది.ఈ ఎన్నికల్లో మరోమారు అధికారం దక్కించుకుని హ్యాట్రిక్ కొట్టాలని ఆప్ భావిస్తోంది. బిజెపి దీటుగా ప్రచారం నిర్వహించింది. కాంగ్రెస్ కూడా ఒంటరి పోరాటం చేస్తోంది. తృణమూల్, సమాజ్‌వాది పార్టీలు ఆప్‌కు మద్దతుగా నిలిచాయి.

# కులగణన సర్వేల లెక్కల్లో పొంతన లేదు

**జనాభాను తక్కువ చేసి చూపారన్న విపక్షాలు**

**సర్వే తీర్మానంతో సరిపోదన్న బిఆర్ఎస్, బిజెపి**

**సమగ్రత లేదన్న శ్రీనివాసయాదవ్, పాయల శంకర్**


**హైదరాబాద్, ఫిబ్రవరి 4, (సూర్య దిశ)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కులగణన సర్వేపై వాడివేడి చర్చ జరిగింది. కులగణన సర్వే నివేదికలో పొందుపర్చిన అంశాలపై భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్, భారాస ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కులగణన సర్వేపై కొన్ని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని భారాస నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. 'గత 15 ఏళ్లలో బీసీ జనాభా అంతగా పెరగలేదని, ఎస్సీ, ముస్లింల జనాభా తగ్గినట్లు సర్వే నివేదిక చెబుతోంది. జీహెచ్ఎంసీలో 30 శాతం కూడా సర్వేలో పాల్గొనలేదు. అంతేకాకుండా చాలామంది వివరాలు చెప్పలేదు. కేవలం సర్వే చేయించి, తీర్మానం చేస్తే సరిపోదు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు చట్టబద్ధత కల్పించాలి. ఏ కులం జనాభా ఎంతో ప్రభుత్వం వెల్లడించాలి. సర్వేలో 56 అంశాలు ప్రస్తావించారు. అందుకే చాలా మంది వివరాలు చెప్పలేదు. ఫార్మాట్ మార్చి మరోసారి సర్వే చేయించాలి. సర్వే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని తలసాని కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలకు బీసీలు గుర్తుకు వస్తున్నారని భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఓట్లు పొందేందుకే బీసీ నినాదం అందుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కలు, రాష్ట్ర జనాభా సంఖ్యకు పొంతన లేదన్నారు. 'ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 4.33 కోట్లు అని తెలుస్తోంది. కులగణన సర్వే



ప్రకారం రాష్ట్ర జనాభా 3.76 కోట్లుగా తెలుస్తోంది. టికెట్ల కేటాయింపు దగ్గర నుంచే బీసీలకు అన్యాయం జరుగుతోంది. జనాభా ప్రకారం బీసీలకు సగం సీట్లు ఇస్తామని రాజకీయ పార్టీలు చెబుతున్నాయి. గెలుపు అవకాశాలు లేని స్థానాలకు బీసీలను పరిమితం చేస్తున్నారు. కులసంఘాల భవనాలకు స్థలం కేటాయింపులోనూ బీసీలకు అన్యాయం జరుగుతోంది. హైదరాబాద్‌కు 60 కిలోమీటర్ల దూరంలో బీసీ సంఘాల భవనాలకు స్థలం కేటాయిస్తున్నారు. అగ్రవర్ణాల వారి కులసంఘాల భవనాలకు మాత్రం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో కేటాయించారు. బలహీనవర్గాల విషయంలో కేవలం తీర్మానాలు చేసి వదిలేస్తున్నారు. ఈ సర్వేలో హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని కొత్త పదాలు సృష్టించారు. కోర్టుల్లో కేసులు వేసి బీసీలకు రిజర్వేషన్ల పెంపును జాప్యం చేయాలని చూస్తున్నారు. కోర్టుల పేరు చెప్పి ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ల పెంపును పక్కకు పెడుతోంది' అని ఆరోపించారు.

# నేడు కుంభమేళాకు ప్రధాని మోడీ..

మొదటిపేజీ తరువాయి...



ఆయన ప్రయాగరాజ్‌లోని అరయిల్ ఘాట్‌కు చేరుకుని, అక్కడి నుంచి గంగా, యమునా, సరస్వతి నదుల సంగమ స్థలమైన సంగం వద్ద పడవ ప్రయాణం చేస్తారు. ఆ క్రమంలో అక్కడి పవిత్ర సంగమ నదుల్లో ఆయన పవిత్ర స్నానం చేయనున్నారు. 12న అమెరికాకు: ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 12న అమెరికా వెళ్లను న్నారు.రెండు రోజుల పాటు ఆయన అక్కడ పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని సమావేశమై చర్చలు జరుపుతారు. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడయ్యాక ప్రధాని అమెరికాలో పర్యటించడం ఇదే తొలిసారి. మోదీ ఫ్రాన్స్ పర్యటన ముగిసిన వెంటనే అమెరికాలో పర్యటనకు వెళ్లనున్నారు. జనవరి 20న ట్రంప్ ప్రమాణస్వీకారం చేశాక మోదీ 27న ఆయనకు ఫోన్ చేసి అభినందించారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేకు షాక్

మొదటిపేజీ తరువాయి...

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యే లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలంటూ ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ ఈ వ్యవహారం ముందుకు జరగలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంలో పిటిషన్ వేసింది. మొదట తెల్లం వెంకట్రావు,
కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పిటిషన్ వేసింది. ఆ తరువాత మరొక ఏడుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్. అయితే వీటన్నింటినీ కలిపి ఒకేసారి విచారణ చేస్తామంటూ.. ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు ఈనెల 10కి వాయిదా వేసింది. ఓ వైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కూడా కోరింది బీఆర్ఎస్. దీనిపై స్పందించిన స్పీకర్.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. లిఖితపూర్వకంగా సమాధానాలు చెప్పాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు.

సూర్యదిశ
బుధవారం 5 - 2 - 2025
Wednesday,February,5,2025

# సంపాదకీయం.. అమెరికాతో భారత్ వాణిజ్యమెంత..??

వాణిజ్య లోటు నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ చర్యలు ప్రారంభించారు. మెక్సికో, కెనడాలపై 25 శాతం, చైనాపై 10 శాతం పన్నులు విధిస్తున్నట్లు ఫిబ్రవరి 1న ప్రకటించారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ఎవరైనా ప్రతీకార చర్యలకు దిగితే సుంకాలను మరింత పెంచేస్తానని కూడా ట్రంప్ బెదిరించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంబంధించిన 'రీసర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్' ప్రకారం, అమెరికా వాణిజ్య లోటుకి కారణమవుతున్న దేశాల్లో ప్రధానంగా చైనా, మెక్సికో, కెనడా ఉన్నాయి. అమెరికాకు భారీగా ముడిచమురు సరఫరా చేస్తున్న దేశం కెనడా. జనవరి నుంచి నవంబర్ మధ్య 61 శాతం ముడిచమురు అమెరికాకు సరఫరా చేసింది. తాజాగా మెక్సికో, కెనడాలపై విధించిన సుంకాలను నెలరోజులపాటు నిలిపివేస్తున్నట్టు అమెరికా ప్రకటించింది. ఈ నేపథ్యంలో వాణిజ్యలోటు, సుంకాలు అంటే ఏమిటి? అమెరికా చర్యలు భారత్‌పై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి? భారత్‌పైనా అమెరికా భారీగా సుంకాలు విధిస్తుందా? అనే చర్చ నడుస్తుంది. వాణిజ్యలోటు అంటే.. ఒక దేశం చేసుకునే దిగుమతులు, దాని ఎగుమతులను మించిపోవడాన్ని వాణిజ్య లోటుగా వ్యవహరిస్తారు. ఈ వాణిజ్య లోటు దేశంలో ఉపాధి అవకాశాలను తగ్గించడంతో పాటు ఆర్థిక వృద్ధిని కూడా ప్రభావితం చేస్తుంది. ఐఆర్ఎస్ ప్రకారం, ప్రస్తుతం అమెరికాకు చైనా భారీగా ఎగుమతులు చేసి, దిగుమతులు తక్కువగా చేసుకుంటోంది. మెక్సికో, కెనడా విషయంలోనూ ఇదే పరిస్థితి. దీంతో వాణిజ్యంలో అమెరికా నష్టాలను ఎదుర్కొంటోంది. అంటే, చైనా కారణంగా అమెరికా భారీగా వాణిజ్య లోటును చవిచూస్తోంది. ఆ జాబితాలో మెక్సికో రెండు, కెనడా మూడో స్థానాల్లో ఉన్నాయి. ట్రంప్ పన్నుల ప్రకటన తర్వాత, భారత్‌లోనూ వీటిపై చర్చ మొదలైంది. రాజకీయ వర్గాల నుంచి ఆర్థిక వర్గాల వరకూ, వాణిజ్య లోటు వ్యవహారంలో భారత్ విషయంలోనూ ట్రంప్ ఏదైనా నిర్ణయం తీసుకుంటారా అనే చర్చ జరుగుతోంది. అమెరికా వాణిజ్య లోటులో భారత్ వాటా కేవలం 3.2 శాతం మాత్రమే. అయినప్పటికీ, ట్రంప్ ఇప్పటికే బ్రిక్స్ దేశాలను బెదిరించారు. ఇందులో భాగమైన చైనాపై చర్యలు కూడా తీసుకున్నారు. భారత్ కూడా బ్రిక్స్ గ్రూపులో భాగమే. ట్రంప్ మరిన్ని చర్యలకు దిగొచ్చు. మొదటి పదవీకాలంలో స్టీల్, అల్యూమినియం దిగుమతులపై ట్రంప్ సుంకాలు విధించారు. అయితే, హార్లే డేవిడ్‌సన్ బైకుల దిగుమతులపై భారత్ సుంకాలను తగ్గించింది. మోదీ, ట్రంప్, అమెరికా, భారత్ఫోటో సోర్స్, క్యాప్షన్, భారత అతిపెద్ద మార్కెట్‌ను అమెరికా విస్మరించలేదు. పన్నులు పెంచుతామని ట్రంప్ నిరంతరం బెదిరింపులకు దిగుతున్నప్పటికీ, భారత అతిపెద్ద మార్కెట్‌ను అమెరికా విస్మరించలేదు. అమెరికన్ ఈ-కామర్స్ కంపెనీలు, బ్యాంకులు, ఆర్థిక సేవలు, టెక్నాలజీ సంస్థలకు భారత మార్కెట్‌పై ఆసక్తి భారీగానే ఉంది. సోషల్ నెట్‌వర్కింగ్ కంపెనీలకు కూడా భారత్ ప్రధానం. ఫిబ్రవరిలో జరగనున్న ట్రంప్-మోదీ సమావేశంలో అమెరికా వాణిజ్య లోటు తగ్గించేందుకు నూతన మార్గాన్ని అన్వేషించే అవకాశం ఉంది. రక్షణ రంగంలో భారత్‌కు అమెరికా మద్దతు అవసరం. భారత్ విభిన్న రకాలైన, అత్యాధునిక ఆయుధాలను కోరుకుంటోంది. అలాగే, పెట్రోలియం రంగంలోనూ, గల్ఫ్ దేశాల కంటే మెరుగైన ఆఫర్ వస్తే అమెరికా వైపే భారత్ మొగ్గుచూపే అవకాశముంది. జనవరి 27న ట్రంప్ - ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడుకున్న తర్వాత వైట్‌హౌస్ విడుదల చేసిన ప్రకటనలో, "అమెరికాలో తయారైన రక్షణ పరికరాల కొనుగోళ్ల పెంపుతో పాటు ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన ప్రాధాన్యాన్ని అధ్యక్షుడు ప్రధానంగా చర్చించారు. అమెరికా - భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం, ఇండో - పసిఫిక్ క్వాడ్ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నట్లు ఇద్దరు నేతలూ చెప్పారు. ఈ ఏడాది చివర్లో క్వాడ్ నేతలకు భారత్ మొదటిసారి ఆతిథ్యం ఇవ్వనుంది" అని పేర్కొంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (%×ఖూా%) ప్రొఫెసర్, డాక్టర్ మనన్ ద్వివేది మాట్లాడుతూ, "ఇది వాణిజ్యపరంగా భారత్‌కు లభించిన ఒక అవకాశం. ఎలక్ట్రానిక్స్, మొబైల్ ఫోన్ల సహా అనేక తయారీ పరిశ్రమలకు భారత్ ఒక సప్లై చైన్‌గా ఆవిర్భవించగలదు. ఇక భారత్‌పై సుంకాలు విధించే విషయానికొస్తే, ఇటీవల సీబీఎస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ భారత్ చెడ్డ దేశం కాదన్నారు. సుంకాల విషయంలో భారత్, అమెరికా పనిచేస్తున్నాయి" అన్నారు."మరో విషయం ఏంటంటే, ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య మంచి సంబంధాలే ఉన్నాయి. అందువల్ల, భారత్‌పై భారీగా సుంకాలు విధించే అవకాశం లేదు. ఈ సుంకాల యుద్ధంతో భారత్‌కు ప్రయోజనం కలగొచ్చు. చైనా సప్లై చైన్‌లో ఇబ్బందుల కారణంగా, ఆ స్థానాన్ని చేజిక్కించుకునే అవకాశం భారత్‌కు వస్తుంది. ఈ సుంకాలు అమెరికా, కెనడా, మెక్సికో ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి" అన్నారాయన."మెక్సికో తన ఉత్పత్తుల్లో 83 శాతం అమెరికాకు విక్రయిస్తుండగా, కెనడా 76 శాతం అమెరికాకు ఎగుమతులు చేస్తోంది. చైనాపై భారీ సుంకాల కారణంగా తూర్పు ఆసియా దేశాల నుంచి కూడా అమెరికాకు ఎగుమతులు పెరుగుతాయి.

- మామిడి అక్షిత

# సింగరేణి వారసులు అరిగోస పెడుతున్నా రేవంత్ రెడ్డి సర్కార్...

= మారుపేర్ల బాధితులను పది రోజుల్లో న్యాయం చేస్తామని మాటతప్పనా కాంగ్రెస్ ప్రభుత్వం
= సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు అమలు చేసిన మహా నాయకులు తొలిసిఎం కేసీఆర్
= సింగరేణి వారసులు సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్
= రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 04,(సూర్య దిశ)** :ు-మారుపేర్లు, విజిలెన్స్ ఎంక్వరి పేర సింగరేణి కార్మికుల వారసులను ఉద్యోగాలు కల్పించకుండా రేవంత్ రెడ్డి సర్కార్ సింగరేణి యాజమాన్యం అరిగొస పెడుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కారుణ్య నియామకాల్లో డిపెండెంట్ ఉద్యోగ బాధితులకు మారుపేర్లు విజిలెన్స్ పెండింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ గోలేట్ నుండి కొత్తగూడెం కు పాదయాత్రకు గోదావరిఖని మున్సిపల్ చౌరస్త వద్ద మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి ప్రారంభం లో సంస్థలో పనిచేయాడాని భయపడేవారని ... ఎవ్వరు కుడా అనాడు గనిలో పనికి వేల్లినా వారు తిరిగి ప్రాణాలతో బయటకు వస్తరన్నా ఆశలేకుండా ఉండేదన్నారు. సింగరేణి యాజమాన్యం 30 సంవత్సరాల క్రితం నిరాక్షరాస్యులుగా ఉన్న వారిని మారుపేర్లతో సింగరేణి యాజమాన్యం విధులోకి తీసుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ టిడిపి హాయంలో కాలరాసినా సింగరేణి వారసత్వ ఉద్యోగాలను తిరిగి పునరుద్ధరించి కారుణ్య నియమకా పెరుతో కార్మికుల వారసుల ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. తొలి సిఎం కేసీఆర్ సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికుల సంబంధించిన మారుపేర్ల విషయంలో సింగరేణి సంస్థ ఈ సమస్యను పరిష్కారం చేయాలని సర్క్యులర్ జారి చేసిందని చెప్పారు. గత ఎన్నికల ప్రచారం నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోల్ ప్రాంతంలోని 15 మంది ఎమ్మెల్యే లను గెలిపిస్తే సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని వారసులకు మారుపేర్లు విజిలెన్స్ ఎంక్వేరీలు లేకుండా 10 రోజుల్లో పరిష్కారం చేస్తామని మాట ఇచ్చి సంవత్సర కాలం గడుసున్న ఈ సమస్య పరిష్కారం చేయాలేదన్నారు. రేవంత్ రెడ్డి మాటాలు నమ్మి కాంగ్రెస్ పార్టీ ని ఎమ్మెల్యేలను గెలిస్తే కారుణ్యనియామకాల బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నరన్నారు. వారసత్వం ఉద్యోగరాక శ్రీధర్




చనిపోతే ఈ ప్రభుత్వం ఈ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు మాట్లాడాటంలేదన్నారు. సమస్య పరిష్కారం కోసం గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం సర్క్యులర్ ఇచ్చిన అనేక రకాల కొర్రిలు పెడుతూ కార్మకుల వారసులను కాంగ్రెస్ సింగరేణి యాజమాన్యం అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వెంటనే మారుపేర్ల సమస్యను పరిష్కారం చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ పక్షాన ఆయన డిమాండ్ చేశారు. రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీకి సింగరేణి కార్మికులు తగిన గుణపాఠం చేబుతారన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు అచ్చే వేణు నారాయణదాసు మారుతి కౌటం బాబు కుడుదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎస్ ఆర్టీసి తరుపున హన్మకొండ నుండి మేడారం కు 100 బస్సులు 400ట్రిప్పులు...

- రీజినల్ మేనేజర్ విజయభాను

**ములుగు జిల్లా: బ్యూరో ఫిబ్రవరి04 (సూర్య దిశ)**మేడారం నందు జరుగు మినీ మేడారం జాతరకు తేదీ 09.02.2025 నుండి తేదీ 16.02.2025 వరకు టీజీఎస్ఆర్టీసి తరపున హన్మకొండ నుండి మేడారం కు 100 బస్సులు 400 ట్రిప్స్ ఉదయం 6.00 గంటల నుండి నడపబడున్నాయని రీజనల్ మేనేజర్ విజయభాను తెలిపినారు. అలాగే మినీ మేడారం జాతర ఐలాపూర్ నకు తేది 09-02-2025 ఆదివారం నుండితేది 16-02-2025 ఆదివారం వరకు బస్సు లను మేడారం నుండి ఐలాపూర్ వయా ఊరట్టం కొండాయి మీదుగా మూడు బస్సులు, మేడారం నుండి ఐలాపూర్ వయా చిన్న బోయినపల్లి కొండాయి మీదుగా మూడు బస్సులు నడుస్తాయి. ఈ సౌకర్యంను ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ప్రయాణికులకు రద్దీకి అనుకూలంగా మరిన్ని బస్సులను కూడా పెంచగలమని ఈ సందర్భంగా తెలిపినారు.



# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విస్తృత ప్రచారం గావించి ప్రజలలో ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన



**ములుగుజిల్లా: బ్యూరో ఫిబ్రవరి 04(సూర్య దిశ)** వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు "ఆశా డే "సందర్భంగా రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలను మరియు ఆరోగ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఆషాడను సందర్శించి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ఇంటింటి సందర్శనగపించినప్పుడు ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలలో ఉన్న ఆందోళన అనుమానాలు అనుమానాలను నివృత్తి చేస్తూ ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను ఉపయోగించుకునేటట్లు చేయాలని ఆశా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. జాతీయ మాతా శిశు సంరక్షణ మరియు పోషకాహార కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల లోపు చేయించి, గర్భిణీ స్త్రీలకు నాలుగు(4) వైద్య పరీక్షలను చేయించి ప్రభుత్వ ఆసుపత్రులలో నే ప్రసవాలు అయ్యేటట్లు పనిచేయాలని ఆశా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. జాతీయ టీబి నియంత్రణ కార్యక్రమంలో గాలి ద్వారా మరియు తుంపర్ల ద్వారా క్షయ వ్యాధి ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతుందని, దాన్ని అరికట్టాలంటే ప్రతి ఆశా కార్యకర్త 10 తెమడ శాంపిల్ పరీక్షలు చేయించి ,వ్యాధిని గుర్తించి, సకాలంలో చికిత్సను అందిస్తే క్షయ వ్యాధిని నియంత్రించ వచ్చని ఆశా కార్యకర్తలకు డి. ఎం .ఎం. హెచ్. ఓ. డాక్టర్ గోపాలరావు రావు సూచించారు. ఈనెల చివరాంతం వరకు అసంక్రమిక వ్యాధులైన హైపర్ టెన్షన్, మధుమేహము స్క్రీనింగ్ పరీక్షలను 100% చేయాలనీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిక



వ్యాధుల నియంత్రణాధికారి డాక్టర్. పవన్ కుమార్, రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. ప్రసాద్, డాక్టర్. నాగ అన్వేష్, డెమో సంపత్ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు , ఎం సి హెచ్ ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, అసంక్రమిక వ్యాధుల కోఆర్డినేటర్ భూపాల్ రెడ్డి ,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడ్ లెవెల్ హెల్త్ ప్రోవైడర్స్, సూపర్వైజర్స్ దేవేందర్, నిర్మల మేరీ ,దేవమ్మ ,ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు




**జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 సూర్య దిశ**సుల్తానాబాద్ పట్టణానికి చెందిన గీత కార్మికుడు తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాల య్యాయి. వివరాల్లోకి వెళితే సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన మంద కిషన్ గీత కార్మికుడు తన గీత వృత్తి లో భాగంగా సుగ్లాంపల్లి లో ఉన్న తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టు పైన కింద పడడంతో పక్క ఎముకలు,తొంటి విరిగి తీవ్ర గాయాలు కాగా కరీంన గర్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మంద కిషన్ ను ప్రభుత్వం ఆదుకోవాలని తోటి గీత కార్మికులు కోరుతున్నారు.

# ఎన్నికల నిర్వహణ- తదితర అంశాలపై సమీక్ష సమావేశం...

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్....

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (సూర్యదిశ):**-మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అండ్ జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో రానున్న శాసనమండలి, (ఎమ్మెల్సీ) పంచాయితీ,ఎంపీటీసీ, ఎన్నికల నిర్వహణ,తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని (482) గ్రామపంచాయతీలు, (4110 ) వార్డుల వారీగా ఓటరు జాబితా సవరణలు అభ్యంతరాలు గ్రామపంచాయతీ, వార్డు పోలింగ్ బూత్ లు, వివిధ అంశాలపై వారితో చర్చించి సలహాలు, సూచనలు తీసుకున్నారు. జిల్లాలోని రెండవ ఓటరు సవరణ జాబితా ఓటరు సవరణలపై ఈరోజు రేపు మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అట్టి వివరాలను సేకరిస్తామన్నారు, అలాగే జిల్లాలోని (193) ఎంపీటీసీల స్థానాల వివరాల గురించి చర్చించారు, ప్రభుత్వ నిబంధనలు, ఎన్నికల ఆదేశాల మేరకు షెడ్యూలు ప్రకారము జిల్లాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుండి





సురేష్ నాయుడు, భారత రాష్ట్ర సమితి నుండి మారినేని వెంకన్న, సిపిఐ పెరుగు కుమార్, కలెక్టరేట్ సూపర్డెంట్ మదన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా భారతి

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 04 (సూర్యదిశ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా పరిశ్రమల శాఖ ఏడీ భారతికి మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆమె జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మైనార్టీ సంక్షేమ శాఖ బాధ్యతలు మంగళవారం రోజున స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు జిల్లా అధికారులు కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి

-సుందరయ్య నగర్ అర్బన్ పీహెచ్ సీ
ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 04, (సూర్యదిశ) :** ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇతర రిజిస్టర్లు పరిశీలించారు. ఫార్మసీ నిర్వహణపై పలు సూచనలు చేశారు. రోజు ఓపీ, ఈ నెలలో అర్బన్ పీ హెచ్ సీ పరిధిలో ఎన్ని డెలివరీలు కావాల్సి ఉందో ఆరా తీశారు. ప్రతి రోజూ దవాఖానలో 40 నుంచి 50 మంది వరకు వస్తారని, ఈ నెల లో అర్బన్ పీహెచ్ సీ పరిధిలో 22 కాన్పులు కావాల్సి ఉందని కలెక్టర్ దృష్టికి వైద్యురాలు సాహితి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు.. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అన్ని



కాన్పులు సర్కార్ ఆసుపత్రిల్లోనే అయ్యేలా చూడాలని సూచించారు. రోగులకు కావాల్సిన అన్ని మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ నియోజకవర్గంలో మొబైల్ పశు వైద్య సేవలు సంక్షోభంలో

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: (ప్రతినిధి ఫిబ్రవరి 04:సూర్య దిశ)** తెలంగాణ రాష్ట్రంలోని మొబైల్ పశు వైద్య సంచార 1962 వాహన సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు నెలలుగా జీతాలు రాక, కుటుంబ పోషణ కష్టంగా మారింది. పశువుల ఆరోగ్య రక్షణ కోసం ఎప్పుడైనా సిద్ధంగా ఉండే వైద్య సిబ్బందికి కనీస వేతనాలు కూడా అందకపోవడం ఆందోళన కలిగిస్తోంది. తమ సేవల వల్ల ఎన్నో పశువుల ప్రాణాలు కాపాడుతున్నప్పటికీ, తమ కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితి ఎదుర్కొంటున్నామని వైద్యులు వాపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే జీతాలను విడుదల చేసి, ఈ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



సూర్యదిశ SURIYA DISHA
బుధవారం 5 - 2 - 2025 Wednesday,February,5,2025

# ఘనంగా రథసప్తమి వేడుకలు

**జగిత్యాల జిల్లా: ఫిబ్రవరి04. (సూర్య దిశ) బీర్పూర్:** మండలం లోని తుంగూరు గ్రామంలో రథసప్తమి సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో పూజలు హెూమాధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి వేడుకలు జరుపుకున్నారు. పూజా కార్యక్రమాలు హెూమం అనంతరం భక్తులందరికీ అన్నదానం నిర్వహించి ప్రసాదాలు అందజేశారు. తుంగూరు గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి గుట్ట దగ్గరలో మరో గుట్టపై విలువైన సూర్యుడి విగ్రహానికి ప్రతి ఏటా ఘనంగా పూజలు నిర్వహిస్తారు. కంటికి కనబడే దైవం సూర్యుడు అని ప్రకృతి రూపంలో ప్రపంచాన్ని రక్షిస్తూ సంరక్షిస్తూ మతాలకతీతంగా అందరూ ఆరాధించే ఏకైక దైవం సూర్యనారాయణుడని అటువంటి సూర్యుని పూజించడం చాలా ఆరోగ్య ప్రదాకమని సూర్యదేవుని వరప్రసాదం వలన కోరిన కోర్కెలు తీరుతాయని రథసప్తమి రోజున సూర్యుడికి పూజలు చేసిన వారికి అనుకున్న కోరికలు నెరవేరుతాయి అని శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య దేవాలయ కమిటీ సభ్యులు



రమేష్, మాజీ సర్పంచ్ శ్రీమతి జితేందర్, మాజి ఎంపీటీసీ మల్లీశ్వరి తిరుపతి, బీర్పూర్ మాజీ సర్పంచ్ శిల్ప రమేష్, సారంగాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, మంగేలా మాజీ సర్పంచ్ బనక శంకర్, మరియు వివిధ గ్రామాల ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# మోడీకి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: బ్యూరో ఫిబ్రవరి04. (సూర్య దిశ)** కాప్రా డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో నేతాజీ నగర్ చౌరస్తా లో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో ఆర్థిక మంత్రి నిర్మలసీతారమన్ మధ్యతరగతి దిగువ తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్ 12 లక్షలు వరకు ఆదాయపు పన్ను మినహాయింపును అభినందిస్తూ మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సెల్ మెంబర్ ఏ .వినోద్ , డివిజన్ అధ్యక్షులు ఎం .శాంతికిరణ్ సీనియర్ నాయకులు సకీలం రాజు నాగరాజు గుప్త,ఎస్.మహేందర్ రెడ్డి దేశాయ్,దుర్గ,రవిసితరం,లింగారి హరీష్,నిత్యానంద్ ,వై .పి . శ్రీనివాస్,




సోమేశ్వర, వంశారాజ్ రాజు, ఎస్. నవీన్,ధరమేష్ , నరేష్ , సుదేశ్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# వాహనదారులు రోడ్డు నియమాలు పాటించాలి

## -జైనూర్ ఎస్సై సాగర్

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: బ్యూరో ఫిబ్రవరి 4 (సూర్య దిశ) జైనూర్:** వాహనదారులు రోడ్డు నియమాలు పాటించాలని, వాహన లైసెన్స్,చోదక లైసెన్స్ కలిగి ఉండాలని,రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జైనూర్ ఎస్సై సాగర్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన మండల కేంద్రంలోని దుబ్బగూడ చౌరస్తాలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. ప్రతి వాహన దారుడు వాహన పత్రాలు, చోదక లైసెన్సులు, ఇన్సూరెన్సులు కలిగి ఉండాలని హెల్మెంట్ ధరించాలని ఆయన కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే జరిమానాలు, కఠిన



శిక్షలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహన దారులు పాల్గొన్నారు.

# బీజేపీ తెలంగాణ రాష్ట్ర పరిపాలక సంస్థ సభ్యుడిగా రాంబాబు

**జగిత్యాల జిల్లా: ఫిబ్రవరి 04. (సూర్య దిశ)ఎండపల్లి:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ సంఘటన పర్వ్ 2024 ఎన్నికలనియమావళి ఆధారంగా రాష్ట్ర ఎన్నికల అధికారి శ్రీ ఎండల లక్ష్మీనారాయణ తెలంగాణ రాష్ట్ర పరిపాలక సంస్థ సభ్యుడిగా జగిత్యాల ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్, బీజేపీ ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ సమావేశకర్త కొమ్ము రాంబాబు యాదవ్ ను నియమించారు.


ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని అనధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. రాంబాబు యాదవ్ నియామకం పట్ల పలువురు నేతలతో బీజేపీ నేతలు కార్యకర్తలు అభిమానులు ప్రజలు శుభాకాంక్షలతో కూడిన శుభాభినందనలు తెలిపారు.



# నిర్దేశిత ధరకు మించి ఇసుక విక్రయిస్తే ట్రాక్టర్ సీజ్

- రిజిస్టర్ ట్రాక్టర్లలో మాత్రమే సరఫరా చేయాలి
- జిల్లాలోని 6 ఇసుక రీచ్ ల నుంచి అనుమతి
- ఉదయం 8 నుంచి, సాయంత్రం 5 వరకు ఇసుకకు అనుమతి - జిల్లా కలెక్టర్

పెద్దపలి: సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకొని వెళ్లవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఇటీవల జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి సాండ్ కమిటి సమావేశం నిర్వహించి నూతన ఇసుక పాలసీ ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో వినియోగించుకునేందుకు జిల్లా ప్రజలు సుల్తానాబాద్ లోని నీరుకుల్ల, గట్టెపల్లి, ముత్తారం లోని ముత్తారం, అడవి శ్రీ రాంపూర్, మంథని లోని విలోచవరం,అంతర్గాం లోని గోలివాడ ఇసుక రీచ్ లలో ఎక్కడి నుంచైనా ట్రాక్టర్లలో ఇసుక తీసుకోవచ్చని అన్నారు. ఇసుక రీచ్ లనుంచి ఉచితంగా తీసుకునే ఇసుక సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఈ ఇసుకను మనజిల్లా పరిధిలో మాత్రమే వాడాలని, ఎక్కడా ఇసుక డంప్‌లు సృష్టించడానికి వీలు లేదని, ఇసుక డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించాలని, సాయంత్రం 5 తరువాత ఇసుక తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి మొదటి సారి 25 వేల జరిమానా, రెండవ సారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఇసుక తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని, వాహనానికి తప్పనిసరిగా రేడియం



స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని 6 ఇసుక రీచ్‌లకు సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి,ప్రతి రోజు తరలించే ఇసుక వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి వారం ఇసుక తరలింపు వివరాలను కలెక్టర్‌కు సంబంధిత తహసిల్దార్లు నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలోని ఇసుక రీచ్‌ల నుంచి తీసుకునే ఇసుక ప్రజలకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధర మించకుండా విక్రయించాలని అన్నారు. ట్రాక్టర్ ఇసుక పెద్దపల్లి పట్టణ ప్రాంతంలో 1400,సుల్తానాబాద్ లో 1000, జూలపల్లిలో 1700, ఓదెల లో 1150, శ్రీరాంపూర్ లో 1100, పాలకుర్తి లో 2500, అంతర్గాం లో 1000, రామగుండంలో 2600, మంథని లో 1500,ధర్మారంలో 2300, కమాన్ పూర్ 2200, రామగిరి లో 2200 మాత్రమే విక్రయించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధర కంటే అధికాంగా విక్రయిస్తే 08728 223318, 08728 223310 ఫోన్ నెంబర్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఫిర్యాదు నమోదు చేస్తే సంబంధిత ట్రాక్టర్ల సీజ్ చేయడం జరుగుతుందని, మొదటి సారి 25 వేలు,రెండవ సారి 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు.

# జగిత్యాల రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్సై దుర్మరణం!

- రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్సై కొక్కుల శ్వేత మృతి
- ఎదురుగా వచ్చిన బైక్‌ను తప్పించబోయి ఓ చెట్టును ఢీకొట్టిన ఎస్సై కారు
- గొల్లపల్లి నుంచి జగిత్యాల వైపు వెళుతున్న సమయంలో ప్రమాదం
- ప్రస్తుతం జగిత్యాల పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పనిచేస్తున్న శ్వేత



జగిత్యాలలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. చిల్వకోడూరు వద్ద ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి కారు ఓ చెట్టును ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న మహిళా ఎస్సై కొక్కుల శ్వేత చనిపోయారు. గొల్లపల్లి నుంచి జగిత్యాల వైపు వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో బైక్‌పై వెళుతున్న వ్యక్తి కూడా మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. దాంతో ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం కోసం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా, శ్వేత ప్రస్తుతం జగిత్యాల పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో పనిచేస్తున్నారు.



# దేశ ఉజ్వల భవిష్యత్ కు దిక్సూచి కేంద్ర బడ్జెట్

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: బ్యూరో ఫిబ్రవరి04. (సూర్య దిశ)**ఫిబ్రవరి నెల 1 వ తేదీన ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ పై హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఘట్కేసర్ లో మండల మున్సిపల్ అధ్యక్షులు బస్వరాజు గౌడ్,మహిపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులతో కలిసి మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒకవైపు సంస్కరణలు మరొకవైపు సంక్షేమ పథకాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం ఇంకొకవైపు వేతన జీవుల టాక్స్ వెతలను దూరం చేసే విధంగా 12.75 లక్షల వరకు పన్ను రాయితీలను కల్పించడం ద్వారా దేశ ప్రగతి,భవిష్యత్ ను కొత్త పుంతలు తొక్కించే బడ్జెట్ గా దీన్ని ఆయన అభివర్ణించారు. కానీ రాష్ట్రంలో కళ్ళుండి చూడలేని,అవినీతి కూపల్లో కూరుకుపోయిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ పై సన్నాయి నొక్కడం వారి అల్పబుద్ధికి నిదర్శనంకేంద్ర ప్రభుత్వ నిధులు సహకారంతోనే రాష్ట్రంలో జరిగే అభివృద్ధి సంక్షేమం నడుస్తున్న విషయం ప్రజలందరూ గమనిస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు.

# మాదిగ విద్యార్థులంతా తరలిరావాలి

## -మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు జంమ్గీ జాన్ మాదిగ

**సంగారెడ్డి జిల్లా: ఫిబ్రవరి 04, (సూర్యదిశ)**సంగారెడ్డి జిల్లా లోని ప్రతి నియోజకవర్గంలో నుండి ప్రతి మండలం నుండి ప్రతి గ్రామంలో నుండి మన మాదిగ జాతి బిడ్డలందరూ ప్రతి ఒక్కరూ సంకన డబ్బు వేసుకొని భారీ ఎత్తున హైదరాబాద్ కు ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వేల గొంతులు లక్షల డప్పులు కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా నుండి విద్యార్థులు సంకన డప్పు వేసుకొని భారీ ఎత్తున తరలి రావాలి అని పిలుపునివ్వడం జరిగింది. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో చట్టబద్ధం పొందే వరకు మన పోరాటం ఎక్కడ కూడా తగ్గకూడదు ప్రతి మాదిగ బిడ్డ జాతి కోసం అహర్నిశలు కష్టపడి జన సమీకరణ చేయాలి. మన నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్న నాయకత్వాన్ని బలంగా ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థుల పైన మరి విద్యార్థి సంఘాల పైన ప్రతి మాదిగ బిడ్డల పైన ఉంది. కావున ప్రతి ఒక్కరు బాధ్యతగా ఫిబ్రవరి 7న ఈ సభకి తరలి వెళ్లాలి తరలించాలి. మన జాతి ఆకాంక్షను యావత్ ప్రపంచానికి తెలియజేసే విధంగా మన డప్పుల ప్రదర్శన హైదరాబాద్ నగరంలో బలంగా వినిపించి రావాలని పిలుపునిచ్చారు.



# మారనున్న మెట్రో ముఖచిత్రం..!



హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర ఉన్న ఔటర్‌ను అనుసంధానం చేస్తూ 36 వరకు రోడ్డు మార్గాలు, నాలుగు చోట్ల రైలు మార్గాలు ఉన్నాయి. రోడ్డు, రైలు మార్గాలతో పాటు మెట్రో మార్గం కలిస్తే భవిష్యత్ ప్రజా రవాణా వ్యవస్థ మెరుగ్గా ఉండే అవకాశాలున్నాయి. ఆదిశగానే సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర హైదరాబాద్ వైపు రెండు మెట్రో కారిడార్లు, దక్షిణ హైదరాబాద్ వైపు మరో కారిడార్‌కు డీపీఆర్‌లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో మెట్రోరైలు సౌకర్యం ఔటర్ రింగు రోడ్డును దాటి నగర శివారు ప్రాంతాలకు అందుబాటులోకి రానుంది. హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టు మొదటి దశలోని జేబీఎస్ నుంచి ఎంబీజీఎస్ మార్గంలో 11 కిలోమీటర్లు ప్రస్తుతం నగరవాసులకు అందుబాటులో ఉంది. రెండో దశలో చేపట్టబోయే జేబీఎస–శామీర్‌పేట (22 కి.మీ), ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ), చాంద్రాయణ గుట్ట నుంచి ఇన్నర్ రింగు రోడ్డు మీదుగా ఆరాంఘర్, శంషాబాద్ టౌన్, శంషాబాద్ ఎయిర్‌పోర్టు లోపలి వరకు (35 కి.మీ), అదేవిధంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీ(ఫ్యూచర్ సిటీ) వరకు (40 కి.మీ).. ఇలా మొత్తం 115 కిలోమీటర్ల మెట్రో మార్గం ఉత్తర దిక్కున ఉన్న శామీర్‌పేట ఔటర్ రింగు రోడ్డు నుంచి దక్షిణ దిక్కున ఉన్న ఫోర్త్ సిటీతో అనుసంధానం అవుతుంది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర ఉన్న ఔటర్ రింగు రోడ్డుకు ఉత్తరాన ఉన్న శామీర్‌పేటనుంచి సికింద్రాబాద్, ముషీరాబా ద్, ఎంజీబీఎస్, చార్మినార్ మీదుగా చాంద్రాయణగుట్ట, శంషాబాద్ విమానాశ్రయం అక్కడి నుంచి ఫోర్త్ సిటీ వరకు మెగా మెట్రో కారిడార్ అవతరించనుంది. హైదరాబాద్ మహానగరంలో ఉత్తర–దక్షిణ దిక్కులను కలిపే మెగా మెట్రో కారిడార్‌లో ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్ స్టేషన్ లు, ఎంఎంటీఎస్, ఎక్స్‌ప్రెస్ రైళ్లురాకపో కలు సాగించే సికింద్రాబాద్, ఫలక్‌నుమా, బుద్వేల్, శంషాబాద్,అల్వాల్, బొల్లారం వంటి రైల్వే స్టేషన్‌లతో అనుసంధానం అవుతుంది. ఇక అత్యంత కీలకమైంది శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా విమానాల నెట్‌వర్క్ కలిగిన విమానాశ్రయంతో కూడా ఈమెట్రో కారిడార్ కలిస్తే అన్ని రకాల ప్రజా రవాణా వ్యవస్థలు ఒకే మార్గంలో ఉండనున్నాయి.

# భవన నిర్మాణ అనుమతులు మరింత సరళం

విజయవాడ: ఏపీలో భవన నిర్మాణాలు,లే ఔట్ల అనుమతుల జారీలో నిబంధన లు సులభతరం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ బిల్డింగ్ రూల్స్ –2017, ఏపీ ల్యాండ్ డెవలప్మెంట్ రూల్స్–2017 లో సవరణలు చేస్తూ వేరు వేరుగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా భవన, లే అవుట్ల అనుమతుల్లో మార్పులు తీసుకొచ్చినట్టు మంత్రి నారాయణ చెప్పారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం పెరిగేలా కీలక సంస్కరణలతో ఉత్తర్వులు జారీ చేశామని, సంక్రాంతి కానుకగా బిల్డర్లు, డెవలపర్లు, ప్రజలకుఅనుకూలంగా ఉండేలా నిబంధనలు మార్పులు జీవోలు జారీ చేసినట్టు చెప్పారు. లే అవుట్లలో వేసే రోడ్లకు గతంలో ఉన్న12 మీటర్లకు బదులు 9 మీటర్లకు కుదిస్తూ సవరణ చేశారు. 500 చ.మీ. పైబడిన స్థలాల్లో చేపట్టే నిర్మాణాల్లో సెల్లారుకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. టీడీఆర్ బాండ్ల జారీ కమిటీలో రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ లప్రమేయాన్ని తొలగిస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారులను ఆనుకుని ఉన్న స్థలాలుడెవలప్ చేసేందుకు 12 మీటర్ల మేరకు సర్వీస్ రోడ్డు విడిచిపెట్టాలనే నిబంధన తొలగిస్తున్నట్టు ప్రకటించారు. బహుళ అంతస్తుల భవనాల సెట్ బ్యాక్ నిబంధనల్లో మార్పులు చేశారు. వీటితో పాటు మరిన్ని నిబంధనలు సరళతరం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం పెరిగేలా చేసేందుకు సంస్కరణలు చేపట్టి.. ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో లే అవుట్లలో రోడ్లకు గతంలో12 మీటర్లు ఉండగా.. ఇప్పుడు దానిని 9 మీటర్లకు తగ్గించారు. అలాగే 500 చదరపు మీటర్లు పైన స్థలాల్లో నిర్మాణాన్ని సెల్లారుకు అనుమతించారు. నేషనల్ హైవే, స్టేట్ హైవేలను ఆనుకుని ఉన్న స్థలాలు డెవలప్ చేసేందుకు 12 మీటర్ల సర్వీస్ రోడ్డు ఏర్పాటు నిబంధనను కూడా తొలగించారు. బహుళ అంతస్తుల భవనాల సెట్ బ్యాక్ నిబంధనల్లో మార్పులు చేసింది ప్రభుత్వం. టీడీఆర్ బాండ్ల జారీ చేసే కమిటీ నుంచి రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్‌లను తొలగించారు. ప్రజలకు, బిల్డర్లు, డెవలపర్లకు అనుకూలంగా ఉండేలా నిబంధనల్లో మార్పులు చేస్తూ వేర్వేరు జీవోలు జారీ చేసినట్లు మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ తెలిపారు. నిబంధనల్ని సులభతరం చేశామని.. అందరితో చర్చించి ఈ నిబంధనలు జారీ చేశామన్నారు. సంక్రాంతి కానుకగా ఈ జీవోలను తీసుకొచ్చామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు, కూటమి ప్రభుత్వం ఆ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ఓడించి తగిన గుణపాఠం చెప్పాలి

## -భారత జాగృతి యువజన విభాగం రాష్ట్ర నాయకులు సిద్దిక్ షేక్



**మంచిర్యాల జిల్లా: ప్రతినిధి ఫిబ్రవరి04.(సూర్య దిశ) మంచిర్యాల టౌన్:** ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత జాగృతి యువజన విభాగం రాష్ట్ర నాయకులు "సిద్దిక్ షేక్" పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేసీఆర్ ప్రభుత్వంలో పదేళ్లలో 2,32,308 ఉద్యోగాలకు పరిపాలన అనుమతులు ఇచ్చింది. అందులో 2,02,735 ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేయటం జరిగింది. వీటిలో 1,60,083 ఉద్యోగాలను భర్తీ చేశారు. 42,652 ఉద్యోగాలు భర్తీ దశలో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 30 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు ఊదరగొడుతున్నాడు అని చెప్పారు. ఆ 30,000 ఉద్యోగాలు ఎన్నికల కోడ్ కారణంగా నియామక పత్రాలను అభ్యర్థులకు ఇవ్వలేకపోయారు. ఆ కాగితాలను రేవంత్ రెడ్డి ఇచ్చి నేను ఉద్యోగాలు ఇచ్చిన అని బుకాయించే ప్రయత్నం చేస్తున్నాడు అని విమర్శించారు. రేవంత్ రెడ్డి వచ్చాక చేస్తున్న మోసాలను చూస్తుంటే బాధనిపిస్తోంది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి దానికి 60 పోస్టులు కలిసి నోటిఫికేషన్ ఇచ్చాడు. డీఎస్సీ ద్వారా 28 వేల ఉద్యోగాలు వేస్తే రేవంత్ రెడ్డి అప్పుడు లొల్లి పెట్టిండు. బిఆర్ఎస్ ప్రభుత్వం డీఎస్సీ ద్వారా 5 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తే దాన్ని రద్దు చేశాడు. దానికి మరో 5 వేల ఉద్యోగాలు కలిపి కొత్త నోటిఫికేషన్ అంటూ ఇచ్చాడు. రేవంత్ రెడ్డి వచ్చాక ఒక్క కొత్త నోటిఫికేషన్ ఇయ్యలేదు జాబ్ క్యాలెండర్ అన్నారు. దాని అతీగతి లేదు అని సిద్దిక్ పేర్కొన్నారు. మధ్య శ్రేణి నగరాలకు కూడా కెసిఆర్ ప్రభుత్వం ఐటీ సంస్థలను తీసుకొని వచ్చింది, కానీ ఇప్పుడు వరంగల్ నుంచి టెక్ మహీంద్రా అనే సంస్థ వెళ్లిపోయే పరిస్థితి ఏర్పడింది. పదేళ్లలో ఐటి రంగంలో ఎంత అభివృద్ధి జరిగిందో నాస్కామ్ లెక్కలే చెబుతాయి. 2014 లో 53 వేల కోట్ల ఐటీ ఎగుమతులు ఉంటే 2023 డిసెంబర్ నాటికి 2 లక్షల 40 వేల కోట్లకు ఐటీ ఎగుమతులు చేరాయి. 2023 మే నాటికే ఐటీ 3,50,000 ఐటీ ఉద్యోగాలుంటే 2023 మే నాటికి 9,00,800 ఉద్యోగుల వచ్చాయి అని తెలిపారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాదిలో ఇచ్చింది 12 వేల ఉద్యోగాలు మాత్రమే, అశోక్ నగర్ వచ్చి నిరుద్యోగులను నమ్మించి మోసం చేసి రాజకీయంగా వాడుకున్నారు రేవంత్ రెడ్డి అని పేరుకున్నారు. రాబోయే కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణ పాఠం చెప్పాలి అని యువతను కోరారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర కోశాధికారి వెంకట్ గ్రాడ్యుయేట్స్ ఫోరమ్ అధ్యక్షులు షన్వాజ్ మాలిక్, జాగృతి నాయకులు సైఫ్, రాకేష్, సాయి క్రిష్ణ, నవీన్, ఇస్మాయిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు...

# అశ్వాపురంలో జోరుగా అక్రమ సిండికేట్ దందా..?

## - బెల్ట్ షాపులను "భద్రం" గా చూసుకుంటా!? మమ్మల్ని అడిగేది ఎవ్వరు...?
## - దళిత సంఘాల నాయకులు టెంట్లు వేసిన, రిలే నిరాహార దీక్షలు చేసిన స్పందించని ఎక్సైజ్ అధికారులు..!





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 4 (సూర్యదిశ ) ::-** అశ్వాపురం మండలంలో మద్యం సిండికేట్ నాది మద్యం సిండికేట్ ఆఫీసును బెల్ట్ షాపులను అంతా" భద్రం " గా చూసుకుంటా అంటున్న వ్యక్తి.అశ్వాపురం మండలంలో ప్రభుత్వ అనుమతులు పొందిన మద్యం షాపులకు సమయంతో పనిలేదు, అంతా వారి ఇష్టం? గత పది రోజుల నుంచి అశ్వాపురం మండలంలో బెల్ట్ షాపులపై జరుగుతున్న కార్యక్రమాలపై అధికారులు ఎందుకు స్పందించడం లేదు? అందుకు కారణం ఏమిటి? దళిత సంఘాల నాయకులు టెంట్లు వేసిన, రిలే నిరాహార దీక్షలు చేసిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఎందుకు స్పందించడం లేదు దళిత సంఘాలు అంటే చిన్న చూపా? లేదంటే బెల్ట్ షాపులకు పరోక్షంగా మద్దతు తెలుపుతున్నారా అనే అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయి. వివరాల్లోకి వెళ్ళితే.....అశ్వాపురం మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ ఆసుపత్రి ముందు దేవాలయం పక్కన ఒక ఇంటిని సిండికేట్ ఆఫీస్ గా చేసుకోని బల్క్ లో బెల్ట్ షాపులకు సమయం సందర్భం లేకుండా విచ్చలవిడిగా మద్యం సరఫరా చేస్తున్నారు.మద్యం షాపు యజమానులు బెల్టు షాపుల నిర్వాహకులతో చేతులు కలిపి వారికి సహకరిస్తున్నారు. ఒక్కో సీసాపై అదనంగా 20 రూపాయల చొప్పున తీసుకుని కావాల్సినవన్నీ అందిస్తున్నారు. బెల్టు షాపులవారు వాటిని గ్రామాలకు తీసుకెళ్లి.. ఆ రేటుపై అదనంగా మరో 30 నుంచి 40 రూపాయలు వసూలు చేసి మందుబాబులకు అమ్ముతున్నారు. మద్యం దుకాణాల్లో 160 రూపాయలు ఉండే బీరు సీసా.. బెల్టు షాపుల్లో 250 రూపాయలకు విక్రయిస్తున్నారు. డిమాండ్‌ను బట్టి ఈ రేటు ఇంకా పెరుగుతుంది. ఈ మద్యం దందా పై తక్షణమే ఎక్సైజ్ అధికారులు స్పందించి కట్టడి చేయాలని పలు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**సూర్యాపేట జిల్లా: ఫిబ్రవరి 04.(సూర్యదిశ)నేరేడుచర్ల:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతరెడ్డి మరియు టౌన్ అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్ లోని కేటాయింపులను కొనియాడుతూ నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి మాట్లాడుతూ...2014లో పన్ను రాయితీ పరిమితి 2,00,000/-వరకే ఉండేదని,మధ్యతరగతి మరియు ఉద్యోగస్తుల జీవితాలను మెరుగుపరిచే విధంగా 12,00,000/- వరకు పన్ను రాయితీని ప్రకటించడం నరేంద్ర మోడీ దేశ ప్రజలకు ఇచ్చిన గొప్ప బహుమతి అని రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పరిమితి 3,00,000/-నుండి 5,00,000/- వరకు పెంచి 3% వడ్డీతో ఇవ్వడం జరుగుతుందని,ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన ద్వారా 1.7 కోట్లకు పైగా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలంగాణ రైతుల రసాయన ఎరువుల కోసం 33 వేల కోట్ల సబ్సిడీని ప్రకటించడం జరిగిందని,36 రకాల ప్రాణాంతక వ్యాధులకు వాడే ఔషధాలకు పన్ను రాయితీని కల్పించడం దేశ పురోగతి కి తోడ్పడుతుందని గ్రామీణ మహిళ వ్యవసాయదారులకు 10 వేల కోట్ల విలువైన పథకం ద్వారా 5 లక్షల మంది మహిళ వ్యవసాయదారులకు 2 కోట్ల వరకు రుణ సదుపాయం ద్వారా మహిళా సాధికారత చేకూరనుందని మాట్లాడడం జరిగింది.టౌన్ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి మాట్లాడుతూ...వ చ్చే ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లను పెంచుతూ మరియు గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలలకు బ్రాడ్ బ్యాండ్ సేవలు కల్పిస్తూ బడ్జెట్లో కేటాయించడం హర్షనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి,టౌన్ ఉపాధ్యక్షులు ఉరిమల్ల రామ్మూర్తి,కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి,యువ మోర్చా అధ్యక్షులు కాల్వ సైదులు,సీనియర్ నాయకులు మెట్టు శ్రీనివాసరెడ్డి,మెట్టు మధు,తాళ్లూరి రమేష్ నాయుడు,నంద్యాల వెంకటరెడ్డి,బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సోషల్ మీడియా ఇన్చార్జులు పుల్లెంల సైదులు,నంకలమద్ది మధు,బూత్ అధ్యక్షులు కాంపెల్లి నారాయణరెడ్డి,పూర్ణచందర్రావు,తాటికొండ పరమేశ్వర్ రెడ్డి,కాలం నాగయ్య,వెన్నం సురేష్,కొణతం కిరణ్,సైదులు,కాపర్తి కిరణ్,దేవిరెడ్డి నాగిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు...

# ప్రజల మనిషి వట్టి కోట ఆళ్వారు స్వామి





తొలితరం కథా రచయిత వట్టి కోట ఆళ్వారు స్వామి ఇతడు నల్లగొండ జిల్లాలో ని చెరువు మాదారంలో జన్మించాడు. సుప్రసిద్ధ రచయిత, సాహితీవేత్త, నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్లాడు. ఆంధ్ర మహాసభ నల్లగొండ జిల్లా శాఖకు అధ్యక్షుడిగా పనిచేశాడు. దేశోద్ధారక గ్రంథమాలను స్థాపించి 35 పుస్తకాలను ముద్రించాడు. వట్టి కోట ఆళ్వారు స్వామి,అదేవిధంగా"తెలంగాణ" గుమాస్తాలనే పత్రికలు నడిపించాడు. జైలు లోపల అనే కథల సంపుటి తో పాటు అనేక కథలు రాశాడు. రామప్ప రభస, తెలంగాణ వ్యాసాలు ఈయన ఇతర రచనలు, హైదరాబాద్ సంస్థానంలోని ప్రజల్లో స్ఫూర్తిని, సాంస్కృతిక, చైతన్యాన్ని రగిలించిన ఆళ్వారు స్వామి రాసిన "ప్రజల మనిషి" గంగు" నవలలు ఎంతో ప్రజాదరణ పొందాయి. తన రచనల ద్వారా ప్రసరించిన అభ్యుదయ కిరణాలు వట్టి కోట అని చెప్పవచ్చు. తెలంగాణ భాషకు, యాసకు పెద్దపీట వేసిన సాహిత్య,పరుడు వట్టి కోట ఆళ్వారు స్వామి, 1961 ఫిబ్రవరి 5న వట్టి కోట ఈ లోకాన్ని విడిచి వెళ్ళాడు. తన జైలు జీవితం గడిపిన వట్టి కోటకు దాశరథి తన అగ్ని ధార సంకలనాన్ని అంకితం చేశాడు. వట్టి కోట ఆళ్వారు స్వామి తెలంగాణలో ఒక కథకుడిగా, వ్యాసకర్తగా, నవల రచయితగా, ప్రచరణ కర్తగా, ఒక పరిశోధకుడిగా , గ్రంథాలయాల నిర్వాహకుడిగా, ఉన్న వట్టి కోట ఆళ్వారు స్వామి కి, తెలంగాణ రాష్ట్రం, ఏర్పడిన శుభ సందర్భంలో 2015 వ సంవత్సరంలో వట్టి కోట ఆళ్వారు స్వామి శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించింది. శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాదులోని సిటీ సెంట్రల్ లైబ్రరీని వట్టి కోట ఆళ్వారు స్వామి, అని పేరును నామకరణం చేసింది. హైదరాబాద్ ట్యాంకు బండి పై అతని విగ్రహం ఏర్పాటు చేశారు. హొటల్లో స్వీపర్ గా జీవితాన్ని ప్రారంభించి, ఉద్యమాన్ని ఊపిరిగా, గ్రంధాల సుగంధాలను ఊరూరా వ్యాపింపజేసిన ప్రజా చైతన్యాన్ని పెంపొందించి మనిషి జీవితానికి సమాజమే పరమార్థంగా జీవితాన్ని గడిపిన వట్టి కోట ఆళ్వారు స్వామి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా బహుముఖ ప్రజ్ఞాశాలి వట్టి కోట, తెలంగాణ ప్రజలకు ఆరాధ్యుడైన వట్టి కోట ఆళ్వారు స్వామి నేటి సమాజానికి వట్టి కోట మనందరికీ స్ఫూర్తిదాయకం. ఫిబ్రవరి 5 వట్టి కోట ఆళ్వారు స్వామి, వర్ధంతి.దేవులపల్లి రమేష్ సిద్దిపేట నంగునూర్,9963701294.

# కొండాయి గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...

## -చలిమంటలో పడి గాయలైన భువనేశ్ బాలుడు ఘటన గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్న నాయకులు



ములుగు జిల్లా: బ్యూరో ఫిబ్రవరి04. (సూర్య దిశ) పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలోని కొండా గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను మండల కాంగ్రెస్ నాయకులతో సందర్శన చేపట్టి విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడి వారి భోజన వసతి, సమస్యలను తెలుసుకోవడం జరిగింది.అనంతరం ఉపాధ్యాయులతో చలిమంటలో పడి భువనేష్ బాలుడు గాయాలైన ఘటన గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య , పిఎస్సిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ అధ్యక్షుడు ఎండి సులేమాన్, మాజీ ఎంపిటిసి కొప్పుల శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ కే రంజిత్, స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారినా మారని కార్మికుల జీవితాలు

## -కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం
## -భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు స్వామి



**పెద్దపల్లి జిల్లా: ఫిబ్రవరి 04.(సూర్య దిశ)కమాన్పూర్:**ప్రభుత్వాలు మారినా కార్మికుల జీవితాలు మారడం లేదని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. పెద్దపెల్లి జిల్లా ప్రెస్ క్లబ్ లో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అనంతరం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వామి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు గత ప్రభుత్వం చేసిన వాగ్దానాలు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని అన్నారు. ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారువెల్ఫేర్ బోర్డు నుంచి రావలసిన సంక్షేమ పథకాలను ప్రైవేట్ సంస్థల కు కట్టబెట్టాలనుకుంటున్నారని,అలా చేస్తే ఇన్సూరెన్స్ సంక్షేమ పథకాలు కార్మికులకు అందకపోవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గత నాలుగు నెలలుగా ఒక క్లైమ్ కూడా అప్రూవ్ కావడం లేదన్నారు. ప్రవేట్ పరం చేయాలన్న ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం విరమించుకుని కార్మికుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రభుత్వం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు, జనరల్ సెక్రెటరీ భైరీ శంకర్, కుంభం లక్ష్మీనారాయణ, ఇటిక్యాల సుధాకర్, పల్లెర్ల మల్లేశం, గుంటి సంతోష్, గడ్డం శంకర్, శ్రీనివాస్, పెద్దపల్లి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ తదితర కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# కన్నుల పండుగగా రథసప్తమి వేడుకలు





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 04, (సూర్యదిశ) :** సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్ లో శ్రీ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున రథసప్తమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. సూర్య భగవానుని ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలని వేద మంత్రోచ్చరల నడుమ హోమయజ్ఞాలు నిర్వహించారు. సూర్య భగవానుని వాహనమైన రథాన్ని కాలనీవాసులు ప్రత్యేకంగా తయారు చేయించి సప్త హోమ కుండలీలు ఏర్పాటు చేసి యజ్ఞాలు నిర్వహించారు. లోక కళ్యాణం కోసం నిర్వహించిన హోమయజ్ఞంలో భక్తులు పాల్గొని తరించారు. ఈ సందర్భంగా గోషికొండ దామోదర్ పంతులు మాట్లాడుతూ.. సిరిసిల్ల పట్టణంలో సూర్య భగవానునికి ఆలయం లేదని ఆయనకు అత్యంత ప్రీతిపదమైంది సూర్య నమస్కారం మాత్రమేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్క హిందూ బంధువు ఉదయం లేచి స్నానమాచరించిన తర్వాత సూర్య భగవానునికి నమస్కారం చేసుకొని దినచర్య ప్రారంభించాలని సూచించారు. ఆయన అనుగ్రహంతో ప్రతి మానవుని జీవితం సుఖసంతోషాలతో వెలుగొందుతుందని అన్నారు. ప్రతి రథసప్తమి నాడు వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు గాజుల లక్ష్మన్, యేన్నం సురేష్, ఆల్వాల చందు, శ్రీనివాస్, పురోహితులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ ల వద్ద షీ టీం నిఘా



**పెద్దపల్లి జిల్లా: ఫిబ్రవరి 04.(సూర్య దిశ)కమాన్పూర్:**బస్టాండ్ ల వద్ద షీ టీం ఉంటుందని ఇన్చార్జిలు అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్. లావణ్య ఆధ్వర్యంలో గర్రెపల్లి గ్రామంలోని ఎస్సీ సోషల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. అమ్మాయి లకు ఎలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ గిరిజ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో ఘనంగా రథ సప్తమి వేడుకలు



**కామారెడ్డి జిల్లా:ప్రతినిధి, పిట్లం,ఫిబ్రవరి 4,(సూర్య దిశ):**-రథసప్తమి వేడుక సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల పిట్లంలో మూడవ తరగతి నుండి ఆరో తరగతి వరకు బాలబాలికలతో సూర్య నమస్కారాలు చేయించడం జరిగింది. ఈ రథసప్తమి కార్యక్రమంలో భాగంగా ఇద్దరు విద్యార్థులు అత్యధికంగా సూర్య నమస్కారాలు చేసి ప్రథమ మరియు ద్వితీయ స్థానాలలో నిలిచారు వీరికి పాఠశాల తరపున మరియు ఆచార బృందం తరఫున అభినందనలు తెలియజేశారు

సూర్యదిశ SURIYA DISHA

బుధవారం 5 - 2 - 2025 Wednesday,February,5,2025

# నట్టల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి....

### - జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలి....
### - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్....





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (సూర్య దిశ ):**-పక్కా ప్రణాళికతో జిల్లాలో నట్టల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ ,జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు . మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజిల్లాలో నట్టల నివారణకు సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ, ప్రోగ్రాం ఆఫీసర్, మహిళా శిశు సంక్షేమశాఖ,గ్రామపంచాయతీ,ఐకెపి, జిల్లాలోని అన్ని విద్యాసంస్థలలో ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక ప్రకారం ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు, అంగన్ వాడి,ఆశ, ఏఎన్ఎం, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ప్రిన్సిపల్స్, మండల వైద్య అధికారులు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి నులిపురుగు మందులను పంపిణీ చేయాలని అన్నారు.అందుకోసం ముందస్తుగా ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు సమాచారం అందించి వారు పాఠశాలలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.అందరికీ అవగాహన కల్పించడానికి అంగన్వాడి ఆశ కార్యకర్త ముఖ్యమైన పాత్ర వహించాలని అన్నారు.నులిపురుగులు ఎలా వ్యాప్తి చెందుతాయి, పిల్లల ఆరోగ్యం పై వాటి ప్రభావం, ప్రయోజనం ఎంత, నులిపురుగుల నిర్మూలన, సక్రమన యొక్క వ్యాప్తిని నియంత్రించుటకు, మాత్రలు వేసే విధానం, మోతాదు, ఏ వయసు వారికి వేయాలి, అనే పద్ధతులపై పిల్లలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.మాత్రలు వేసుకున్న వారి వివరాలు, ఇంకా మాత్రలు వేసుకొని, వారి వివరాలు ఆ నమోదు చేసుకొని స్పెషల్ డ్రైవ్ ద్వారా వారికి మాత్రలు అందించాలన్నారు.ఏజెన్సీ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు అన్ని కవర్ చేయాలని సూచించారు. అందుకోసం ముందస్తుగా సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు.ప్రతి విభాగానికి ఒక నోడల్ అధికారిని నియమించి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, శ్రీనివాసరావు, డాక్టర్ రాములు, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నరసింహస్వామి, మెప్మా పిడి విజయ, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, సంబంధిత ప్రాథమిక వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీలికుర్తి ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ వెంటనే చేపట్టాలి

### -అవినీతికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
### -గ్రామసభలు అవినీతిపై తీర్మానాల తనిఖీ రికార్డులను పునః పరిశీలించాలి
### -విచారణ కమిటీ వెంటనే విచారణ ప్రారంభించాలి-ప్రజా సంఘాలు



**మహబూబాబాద్ జిల్లా: ఫిబ్రవరి04.(సూర్య దిశ)మరిపెడ:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 14వ సామాజిక తనిఖీలు జనవరి 27న నీలికృతి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో నీలి కుర్తి ఫీల్డ్ అసిస్టెంట్ పై అవినీతి ఆరోపణలు జరగగా సుమారుగా 8 లక్షల రూపాయల అవినీతికి పాల్పడినట్లు గ్రామ సభలో అధికారులు ధ్రువీకరించారు. అదేవిధంగా జనవరి 29,30వ తారీఖులలో మరిపెడ మండల పరిషత్ కార్యాలయంలో డిఆర్డిఓ పిడి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సామాజిక తనిఖీలు రికార్డులు పరిశీలించి సుమారుగా 1,22,000 విలువైన పనులలో అవినీతి జరిగిందని రికవరికి ఆదేశాలు జారీ చేశారు. కానీ గ్రామస్థాయిలో భారీ అవినీతి ఆరోపణలు జరిగిన విషయంపై పలు పార్టీ సంఘాల సభ్యులు ప్రజాసంఘాల ఫిర్యాదుల మేరకు విచారణ కమిటీకి ఆదేశించడం జరిగింది. విచారణ అధికారులైనటువంటి మండల ఎంపీడీవో వెంటనే విచారణ ప్రారంభించి గ్రామంలో క్షేత్రస్థాయిలో విచారణకు వస్తే దానికి సంబంధించిన ఆధారాలు రికార్డులతో చూపిస్తామని మిగిలిన సొమ్ము కూడా రికవరీ చేసి భారీ అవినీతికి పాల్పడిన నీళ్ల అసిస్టెంట్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాము. అందుకు సహకరించిన టెక్నికల్ అసిస్టెంట్ ఏపీఓ తదితర అధికారులపై కూడా చర్యలకు డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో ఉద్యమాలు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ప్రజా సంఘాల బాధ్యులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం మరిపెడ మండలం బాధ్యులు బాణాల రాజన్న.బి కే ఎం యు మరిపెడ మండల బాధ్యులు మారగాని బాలకృష్ణ. ఏఐకేఎంఎస్ బాధ్యులు ఆలకుంట్ల సాయిలు. సిఐటియు నాయకులు ఎండి అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు...

# చెప్పులు అరిగేలా తిరిగిన అధికారుల జాడ కనిపించలేదు

### -సహాయ కార్మిక కార్యాలయం ముందు సిపిఐ ధర్నా
### -సిపిఐ నాయకులు ఆనంద్, చిరంజీవి



**సంగారెడ్డి జిల్లా: ఫిబ్రవరి 04.(సూర్య దిశ)నారాయణఖేడ్:** లోని సహాయ కార్మిక కార్యాలయం ముందు సిపిఐ ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ నాయకులు ఆనంద్,చిరంజీవిలు మాట్లాడుతూ... ఖేడ్ లోని కార్మిక శాఖ కార్యాలయం సహాయ కార్మిక అధికారి గిరిరాజు,జూనియర్ అసిస్టెంట్ సాయులు లు విధులకు సక్రమంగా హాజరు కావడం లేదన్నారు. చుట్టపు చూపుగా మాత్రమే విధులకు హాజరవుతు వేతనాలు మాత్రం పూర్తిగా పొందుతున్నారు అన్నారు. వివిధ పథకాల లబ్దిదారులు వారికి రావాల్సిన పథకాల కోసం ఏడాది కాలంగా చెప్పులు అరిగేలా కార్యాలయం చుట్టు తిరుగుతున్న అధికారుల జాడ కనిపించడం లేదని నిరాశగా వెళ్లిపోతున్నారు అన్నారు. కొత్త లేబర్ కార్డు కోసం వచ్చిన వారిని నీవు కూలి పనిచేవాడిలా లేవని,మహిళలకు లేబర్ కార్డ్ ఎందుకని ఇలా అనే కారణాలతో వారికి ఇబ్బందులకు గురిచేస్తున్నారు అన్నారు. కొంతమంది వారి కుటుంబ సభ్యులు మరణించడంతో ప్రభుత్వం నుండి వచ్చే డబ్బుల కోసం ఏడాది,6 నెలలుగా తిరుగుతున్న అధికారులు కనికరించడం లేదన్నారు. 400 కార్డులు పెండింగులో ఉన్న అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. సహాయ అధికారి ఎప్పుడు హైదరాబాద్ ప్రధాన కార్యాలయానికి పెండింగ్ పనుల నిమిత్తం వెళ్ళానని చెబుతున్న 400 కేసులు ఎందుకు పెండింగులో ఉన్నాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు తమ ధోరణి మార్చుకొని విధులకు సక్రమంగా హాజరు కావాలని లేని యెడల డిసిఎల్ మరియు కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్,పుప్పాల అశోక్, విజయ్,పాపయ్య,అశోక్ తదితరులు ఉన్నారు.

# సర్వే గణకులకు గౌరవ వేతనం విడుదల చేయాలి

**జగిత్యాల జిల్లా: ఫిబ్రవరి 4. (సూర్య దిశ) ఎండపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర కుల సర్వే పేరుతో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో విధులు నిర్వహించిన సర్వే గణకులకు గౌరవ వేతనాన్ని తక్షణమే విడుదల చేయాలని గుర్తింపు పొందిన ప్రగతిశీల ఉపాధ్యాయ (పిఆర్టీయూ) యూనియన్ నేతలు మంగళవారం ఎండపల్లి మండల మొదటి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జక్కుల శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎంపీడీఓ ను కలిసిన నేతలు ఇటీవలీ సర్వేలో పాల్గొన్న సర్వే గణకులు గా విధులు నిర్వహించిన ఉపిధ్యాయులకు వీలైనంత త్వరగా గౌరవ వేతనం విడుదల చేయాలని అదేవిధంగా వారికి డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వవలసిందిగా పిఆర్టిటియు నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల ( పీఆర్టీయు ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్) అధ్యక్షుడు నిమ్మ రవి, ప్రధాన కార్యదర్శి జోగం



శ్రీనివాస్, మామిడి సంతోష్, బైరిశెట్టి. ధర్మేందర్ మరియు దెందుకూరు జగన్నాథ రావు పాల్గొన్నారు...

# పసికందు మృతదేహంతో నిరసన

### -వైద్యుల నిర్లక్ష్యమేనని ఆరోపణ



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 04, (సూర్యదిశ) :** వైద్యుల నిర్లక్ష్యం వల్లే మృతి చెందదడంటూ వారం రోజుల పసికందు మృతదేహంతో కుటుంబ సభ్యులు నిరసన తెలిపిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణం అశోక్ నగర్ కు చెందిన రాగల్ల స్వరూప–రాజమౌళి దంపతులకు గత వారం రోజుల క్రితం సిరిసిల్ల జిల్లా ప్రధాన ఆసుపత్రిలో మగ శిశువు జన్మించగా ఐదు రోజుల క్రితం పసికందు పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆస్పత్రికి తీసుకెళ్లాలని కుటుంబ సభ్యులకు ఆస్పత్రి వైద్యులు సూచించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో కూడా మెరుగైన వైద్యం అందకపోవడంతో పసికందును కుటుంబ సభ్యులు హైదరాబాదులోని ఓ హాస్పిటల్ కు తరలించగా, చికిత్స పొందుతూ పసికందు సోమవారం మృతి చెందాడు. సిరిసిల్ల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్లనే పసికందు మరణించిందంటూ కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ, జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు మంగళవారం ఉదయం బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో పసికందు కుటుంబ సభ్యులు నిరసన విరమించారు. కాగా పసికందు పుట్టడమే జెంటిక్ డిజార్డర్ తో పుట్టిందని, మెరుగైన వైద్యం కోసం ఇతర హాస్పిటల్ కి తీసుకువెళ్లాలని కుటుంబ సభ్యులకు సూచించినట్లు సిరిసిల్ల ప్రధాన ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

# ఎన్ఎచ్ఆర్ సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొంగరపు జనార్దన్ రెడ్డి

### -నియామక ఉత్తర్వులు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 04, (సూర్యదిశ) :** జాతీయ మానవ హక్కుల కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా బొంగరపు జనార్దన్ రెడ్డిని నియమిస్తూ హైదరాబాదులో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులు అందించారని మంగళవారం జిల్లా అధ్యక్షులు వడ్డీక అనిల్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బలమైన లీగల్ ప్రొసీజర్ తో ప్రోటోకాల్స్పష్టంతో పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు ఏర్పడిన ఎన్హెచ్ఆర్సిని బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, జిల్లా అధ్యక్షులు అనిల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన బాధ్యతను నిజాయితీగా నిస్వార్థంగా నిర్వర్తిస్తానని ఆయన తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఉపాధ్యాయ బృందం ఆర్థిక సహాయం

**జగిత్యాల జిల్లా: ఫిబ్రవరి04. (సూర్య దిశ)ఎండపల్లి:** ఆపదలో ఉన్న బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉపాధ్యాయ బృందం ఉదారతను చాటుకున్నారు. ఎండపల్లి మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికురాలు కనుకుంట్ల నీలమ్మ కుమారుడు రవితేజ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అందుకు చికిత్స నిమిత్తం ఎండపల్లి, వెల్గటూరు మండలాలకు చెందిన వారే కాకుండా ఇతర మండలాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందం 63 వెయిలు రూపాయలు పోగుచేసి బాధితుని తల్లి నీలమ్మ కు అందించారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల విద్యాధికారి గుండాటి రాంచంద్రం, ఎండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఎండపల్లి, గుల్లకోట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, తిరుపతి, శ్రీధర్, రాజశేఖర్, కృష్ణారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు...



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 04, (సూర్యదిశ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత జిల్లాలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీల్లో భాగంగా మంగళవారం చీర్లవంచ, హనుమాజీపేట, వేములవాడ ఆరోగ్య ఉపకేంద్రంలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా వైద్యాధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశాలు ఏర్పాటుచేసి కేంద్ర ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాల గురించి సమీక్షించినారు. క్యాన్సర్ డే సందర్భంగా మహిళలు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ లపై ఆరోగ్యము అలవాట్లు ఆహారపు పట్ల జాగ్రత్తగా ఉండి క్యాన్సర్ మహమ్మారిని తరిమి కొట్టాలని అవగాహన కల్పించినారు. ఆరోగ్య కార్యక్రమాల్లో లక్ష్యాలు సాధించని ఎడల చర్యలు గైకొంటామని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో చిర్లవంచ వైద్యాధికారి డాక్టర్ శరణ్య, హనుమాజీపేట ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి డాక్టర్ దివ్యశ్రీ , ఎంఎల్ఎచ్ పి, సిహెచ్ఓ సత్యనారాయణ, సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 04, (సూర్యదిశ) :** సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్.సమ్మయ్య ను మంగళవారం పురపాలక సంఘ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కమిషనర్ సమ్మయ్య చాలా అనుభవం తో కూడున వ్యక్తి అని, వారి హయాంలో సిరిసిల్ల మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, తాజా మాజీ కౌన్సిలర్లు, భూక్య రెడ్డి నాయక్, కుడిక్యాల రవి, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు చేన్నమనేని కమలాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుండ్లపెల్లి గౌతమ్ పాల్గొన్నారు.

# వరల్డ్ క్యాన్సర్ డే అవగాహన కార్యక్రమం



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 04, (సూర్యదిశ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో అవేర్నెస్ ప్రోగ్రాం ఆన్ వరల్డ్ క్యాన్సర్ డే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బి.రామ్మోహన్ అసోసియేట్ ప్రొఫెసర్ గౌట్ మెడికల్ కాలేజ్, సిరిసిల్ల, కె.పున్నం చందర్ సైకాలజిస్ట్ సిరిసిల్ల, తిరుమల అడ్వకేట్ సిరిసిల్ల లు కార్యక్రమాన్ని ఉద్దేశించి క్యాన్సర్ రావడానికి కారణాలు మహిళలకు వచ్చే క్యాన్సర్ లో రకాలు ఎటువంటి ఆహారం తీసుకోవాలి క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రెహనా ఇఫ్ఫత్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కే.వాణి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# వైసీపీ టార్గెట్ పవన్..



విజయవాడ: తిరుపతిలో వైకుంఠ దర్శనం టోకెన్ల కోసం వచ్చి తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపుతోంది. అయితే ఘటన జరిగిన తర్వాత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైసీపీ అధినేత జగన్ తో పాటు పలువురు రాజకీయ నేతలు, మంత్రులు ఘటనా స్థలికి వెళ్లి పరిశీలించడంతో పాటు ఆస్పత్రులకు వెళ్లి బాధితుల్ని పరామర్శించారు. మిగతా వారి సంగతి ఎలా ఉన్నా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వేర్వేరుగా తిరుపతిలో పర్యటించడం చర్చనీయాంశమైంది. ఇక వైసీపీ నేతలు ఈ ఘటనకు సంబంధించి పవన్‌కళ్యాణ్‌ను టార్గెట్ చేస్తుండటం హాట్ టాపిక్‌గా మారింది.తిరుమల చరిత్రలోనే తీవ్ర విషాదం చోటు చేసుకుంది.. రద్దీ సమయాల్లో తొక్కిసలాటలు జరగడం సాధారణమే అయినప్పటికీ.. తొలిసారిగా, ఆ దశ దాటి భక్తుల మరణాలూ సంభవించాయి. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమలలో వైకుంఠ ద్వారాలు తెరుచుకోనున్న నేపథ్యంలో.. తిరుపతిలో ఏర్పాటు చేసిన టోకెన్ కౌంటర్లే మృత్యు వేదికలయ్యాయి. సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు.. తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో ఏకంగా 90 టోకెన్ జారీ కౌంటర్లను ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి ఇలా గేట్లు తెరవగానే అలా భక్తులు ఒక్కసారిగా దూసుకురావడంతో? పలుచోట్ల తొక్కిసలాట జరిగింది.. బైరాగిపట్టెడ కేంద్రం వద్ద పరిస్థితి మరింత విషమించింది. రద్దీలో ఇరుక్కుపోయిన భక్తులు ఊపిరాడక అల్లాడిపోయారు. మహిళలు మరింత విలవిలలాడారు. ఈ విషాదంలో ఆరుగురు మరణించగా.. వారిలో ఐదుగురు మహిళలే. తొక్కిసలాటలో పెద్దసంఖ్యలో భక్తులు గాయపడ్డారు. వారికి తిరుపతిలోని స్విమ్స్, రుయా ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ సందర్భంగా తొక్కిసలాటల్లో గాయపడటం వంటి ఘటనలు జరిగినప్పటికీ.. మరణాలు సంభవించడం ఇదే మొదటిసారి అంటున్నారుఈ ఘటనపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించి నష్ట నివారణ చర్యలు చేపట్టారు. తొక్కిసలాట ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. డీఎస్పీ రమణ కుమార్ బాధ్యత లేకుండా పని చేశారని .. నిర్లక్ష్యంగా వ్యవహరించిన రమణ కుమార్, గోశాల డైరెక్టర్ హరనాథ్ రెడ్డిని సస్పెండ్ చేశారు. ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీవీఎస్ వో శ్రీధర్ ను తక్షణమే బదిలీ చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగేఘటనపై న్యాయ విచారణ జరిపిస్తాం.టీటీడీ ద్వారా మరణించిన కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. మరణించిన కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగమిస్తామని.. తీవ్ర గాయాలైన తిమ్మక్క, ఈశ్వరమ్మలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన ప్రతి ఒక్కరికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. బాధలో ఉన్నప్పటికి స్వామి వారి దర్శనం చేసుకోవాలనుకున్న భక్తులు 35 మందికి శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నష్ట పరిహారం, బాధ్యులపై చర్యలతో పాటు .. ప్రభుత్వం మీద పడిన నిందను తుడిచే ప్రయత్నం చేసినట్లు కనిపించారు. అదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ప్రభుత్వం ఈ ఘటనపై ఎంత ఆవేదన చెందుతుందో అన్నట్లు భావోద్వేగంతో మాట్లాడారు. జరిగిన విషాదంపై వేదనతో పాటు.. అధికారుల నిర్లక్ష్యం.. అలక్ష్యంతో పాటు.. ప్రణాళిక లోపాల్ని ఎత్తి చూపారుఅదే సమయంలో డిప్యూటీ సీఎం రాష్ట్ర ప్రభుత్వం తరపున భక్తులందరికీ క్షమాపణలు చెప్పారు. తప్పు జరిగింది.. బాధ్యత తీసుకుంటామన్నారు. క్షతగాత్రులు, రాష్ట్ర ప్రజలు, వేంకటేశ్వరస్వామి భక్తులు, హైందవ ధర్మాన్ని నమ్మిన ప్రతి ఒక్కరినీ క్షమించమని రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోందన్నారుఈ ఘటన జరగకుండా ఉండాల్సిందని, . పోలీసులు ఉండి కూడా ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. వీఐపీలపై కాదు.. సామాన్యులపైనా తితిదే దృష్టిపెట్టాలి. మృతుల కుటుంబాల వద్దకు టీటీడీ సభ్యులు వెళ్లి క్షమాపణలు చెప్పాలని ఆదేశించారు. తొక్కిసలాట ఘటనకు టీటీడీ ఈవో,ఏఈవో బాధ్యత తీసుకోవాలన్నారు.అధికారులు చేసిన తప్పులకు తాము తిట్లు తింటున్నామని.. తొక్కిసలాట జరిగితే సహాయక చర్యలు ఎలా ఉండాలన్న దానిపై ప్రణాళిక లేదని పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యానించారు. వ్యక్తులు చేసిన తప్పులు రాష్ట్ర ప్రభుత్వంపై పడుతున్నాయని. భవిష్యత్తులో దుర్ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని.. పోలీసుల్లో కొందరు కావాలని చేశారా? అనే అనుమానాలు కూడా ఉన్నాయని. ఈ అనుమానాలన్నింటిపై విచారణ జరగాల్సి ఉందన్నారు. తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం 8-9 గంటలు ఎదురు చూసే పరిస్థితి మారాలని సాధ్యమైతే ఒకట్రెండు గంటల్లో దర్శనం జరిగేలా చూడాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారుసనాతన ధర్మాన్ని పాటిస్తూ.. దానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన పవన్ కళ్యాణ్ ఈ ఘటనపై స్పందించిన తీరు .. ఆ ధర్మానికి ఆయనెంత విలువిస్తారో మరో సారి స్పష్టం చేసింది. సీఎం, డిప్యూటీ సీఎంలు ఘటనకు సంబంధించి వెంటనే స్పందించినా విపక్షాలు మాత్రం విమర్శలు ఎక్కుపెడుతూనే ఉన్నాయి. హుటాహుటిన కొండ మీదకు చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ దీనికి చంద్రబాబే కారణమని విమర్శించారు. వాస్తవానికి తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టికెట్లు ఇవ్వటం గతంలో లేని సంప్రదాయం. వైకుంఠ ద్వార దర్శనాన్ని పది రోజులకు పెంచారు. ఎందుకు పెంచారో తెలియదని, మొదట్నించి ఉన్న సంప్రదాయాన్ని మార్చటం మంచిది కాదని..

ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ పద్ధతులు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అంటున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వారిపాలక మండళ్లు ఈ నిర్ణయాలు తీసుకున్నాయి. ఇప్పుడు ఇప్పుడు తన మందీమార్భలంతో కొండ మీదకొచ్చిన జగన్ యథావిధిగా తనదైన శైలిలో స్పందించి వెళ్లి పోయారు.

## మూడు ఇండస్ట్రియల్ సిటీలు




తిరుపతి: కేంద్రంలోనూ ఎన్డీఏ సర్కారు ఉండటంతో.. కీలక ప్రాజెక్టులు దక్కుతున్నాయి. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌లో మూడు ఇండస్ట్రియల్ సిటీలు ఏర్పాటు కానున్నాయి. దేశవ్యాప్తంగా 20 ఇండస్ట్రియల్ సిటీలను కేంద్రం ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మూడు ఏపీలోనే ఏర్పాటు కానుండటం విశేషం. తిరుపతి జిల్లాలో కృష్ణపట్నం ఇండస్ట్రియల్ సిటీ ( క్రిస్ సిటీ) ఏర్పాటుకానుంది. చెన్నై - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో క్రిస్ సిటీ ఏర్పాటు కానుంది. అలాగే కర్నూలు జిల్లాలో ఓర్వకల్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటవుతోంది. హైదరాబాద్ - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. మరొకటి కడప జిల్లా కొప్పర్తిలో ఏర్పాటు కానుంది. విశాఖపట్నం - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా కొప్పర్తి ఇండస్ట్రియల్ సిటీ నిర్మాణం జరగనుంది.వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్రం గ్రీన్ ఫీల్డ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు ఏర్పాటు చేస్తోంది. అందులో భాగంగానే రూ.2,786 కోట్ల వ్యయంతో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ సిటీ, రూ.2,137 కోట్లతో కొప్పర్తి ఇండస్ట్రియల్ సిటీ ఏర్పాటు చేస్తున్నారు. కర్నూలు విమానాశ్రయానికి 12 కిలోమీటర్ల దూరంలో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ సిటీ నిర్మాణం చేపడుతున్నారు. ఇందులో నాన్ మెటాలిక్ మినరల్స్, ఆటోమొబైల్స్, సెమీ కండక్టర్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫార్మాస్యూటికల్స్ రంగాలకు చెందిన పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. అలాగే కడప జిల్లా కొప్పర్తి ఇండస్ట్రియల్ సిటీ 2596 ఎకరాలలో అభివృద్ధి చేయనున్నారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ సిటీ ద్వారా 54,500 మందికి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ సిటీ 45 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.మరోవైపు తిరుపతి జిల్లా క్రిస్ సిటీకి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలే శంకుస్థాపన చేశారు. కృష్ణపట్నం పోర్టు, చెన్నై-బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ల ఆధారంగా క్రిస్ సిటీ ఏర్పాటవుతోంది. 10 వేల ఎకరాల్లో మూడు దశల్లో క్రిస్ సిటీ నిర్మాణం జరగనుంది. క్రిస్ సిటీ ద్వారా రూ.37,500 కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, 4.67లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తొలి దశ పనులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపన చేశారు. తొలిదశ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 2139.43 కోట్లు. క్రిస్ సిటీ ప్రాజెక్టును 2027 ఫిబ్రవరికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# రాయలసీమలో ఫ్యాన్ గాలీ..



కర్నూలు, ,: రాయలసీమలో మళ్లీ ఫ్యాన్ గాలి వీస్తుంది. కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో క్రమంగా వైసీపీ బలపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒకటి కాదు.. రెండు కాదు అనేక నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి ఉంది. కూటమి సర్కార్ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయకపోవడంతో పాటు సీమ ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదన్న భావన ఆ ప్రాంత ప్రజల్లో బలపడుతున్నట్లు అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. దీనికి తోడు కూటమి నేతల మధ్య అనైక్యత కూడా వైసీపీ బలం పుంజుకోవడానికి కారణంగా చెబుతున్నారు. అభివృద్ధి విషయాన్ని పక్కన పెడితే వైసీపీకి, కూటమి ప్రభుత్వానికి పెద్దగా తేడా ఏమీ లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. అయితే వెల్ ఫేర్ స్కీమ్ అమలులో మాత్రం కూటమి సర్కార్ వెనుకంజలోనే ఉంది. . గత ఎన్నికల్లో కర్నూలు జిల్లాలో 14 సీట్లు ఉండగా కూటమి పార్టీలకు పన్నెండు స్థానాలు, వైసీపీకి కేవలం రెండు స్థానాలు మాత్రమే లభించాయి. అలాగే అనంతపురం జిల్లాలోని పద్నాలుగు నియోజకవర్గాలకు గాను పద్నాలుగు స్థానాల్లోనూ కూటమి పార్టీలు విజయం సాధించాయి. వైసీపీకి జీరో స్థానాలు దక్కాయి. కడప నియోజకవర్గంలో ఉన్న పది స్థానాల్లో కూటమికి ఏడు, వైసీపీకి మూడు స్థానాలు దక్కాయి. చిత్తూరు జిల్లాలో పద్నాలుగు స్థానాలకు పన్నెండు నియోజకవర్గాల్లో కూటమి, రెండు స్థానాల్లో వైసీపీ విజయం సాధించింది. అయితే ఇప్పుడు కూటమి పార్టీల నేతల మధ్య ఈ జిల్లాల్లో ఎక్కడా సమన్వయం లేదు. ఒకరిపై ఒకరు పైచేయి సాధించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. రాయలసీమలోని యాభై రెండు నియోజకవర్గాల్లో ఏడు స్థానాలను మాత్రమే వైసీపీ దక్కించుకుంది. మిగిలనవన్నీ కూటమి గెలుచుకుంది. అనంతపురం, కర్నూలు జిల్లాలో కూటమి నేతల మధ్య విభేదాలు బాహాటంగానే కనపడుతుండటంతో క్యాడర్ లో అయోమయం నెలకొంది. మరొక వైపు మంత్రి వర్గంలో పదవులు లభించలేదని సీనియర్ నేతలు సయితం పెద్దగా పట్టించుకోవడం లేదు. అనేక నియోజకవర్గాల్లో కూటమి నేతలు నియోజకవర్గంపై పట్టు సాదించుకునేందుకు ఒకరిపై ఒకరు ఆధిపత్యం ప్రదర్శించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆదోని, మంత్రాలయం, నందికొట్కూరు, నంద్యాల, అనంతపురం, పుట్టపర్తి, కల్యాణదుర్గం, ప్రొద్దుటూరు వంటి నియోజకవర్గాల్లో కూటమి పార్టీ నేతలు ఒకరికొకరు దూషించుకుని, తమ గ్రూపును కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో కూటమి పార్టీలు బలహీనమయ్యాయన్న టాక్ బలంగా వినపడుతుంది. మరొకవైపు తాడిపత్రి నియోజకవర్గంలో జరుగుతున్న ఘటనలు కూడా సీమపై ప్రభావం చూపుతున్నాయి. ఒకరంటే ఒకరికి పొసగడం లేదు. అధినాయకత్వం కూడా కూటమి నేతల మధ్య రాజీ కుదర్చలేని పరిస్థితుల్లో ఉంది.

ఇసుక పాలసీ, మద్యం పాలసీని ఎవరికి వారు సొమ్ము చేసుకునే ప్రయత్నంలో భాగంగా తమ అనుచరులకు కట్టబెట్టాలన్న ప్రయత్నంలో విభేదాలు తలెత్తుతున్నాయని తెలిసింది. ఈ నేపథ్యంలోనే కూటమి నేతలు ఇచ్చిన అవకాశాలే వైసీపీ తన విజయావకాశాలుగా మలచుకునే ఛాన్స్ కనపడుతుంది. మరొక వైపు ఈ నెల మూడో వారంనుంచి జగన్ రాష్ట్ర వ్యాప్త పర్యటనచేస్తుండటం కూడా వైసీపీకి రాయలసీమ లో కొంత సానుకూల వాతావరణం ఏర్పడే అవకాశముందన్నది విశ్లేషకుల అంచనా.

## సీలింగ్ విధిస్తారా..? లేదా..?

ఖమ్మం: తెలంగాణలో రైతు భరోసా స్కీమ్ పట్టాలెక్కనుంది. ఈ మేరకు తెలంగాణ సర్కార్ ఇటీవలనే కీలక నిర్ణయాలు కూడా తీసుకుంది. స్కీమ్ అమలుకు సంబంధించి మంత్రివర్గం కూడా ఆమోదముద్ర వేసింది. వ తేదీ నుంచి ఈ స్కీమ్ ను అమలు చేయాలని నిర్ణయించింది. ఏటా రూ. 12వేల పంట పెట్టుబడి సాయం అందించబోతుంది.రైతు భరోసా స్కీమ్ ను అమలు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న సంగతి తెలిసిందే. అయితే పథకం అమలులో సర్కార్ ఎలాంటి చర్యలు తీసుకోబోతుందనేది ఆసక్తికరంగా మారింది. గతంలో ఉన్న రైతుబంధు పథకం అమలులో అనేక లోపాలు ఉన్నాయని.. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతూ వస్తోంది. గతంలో మాదిరిగా స్కీమ్ అమలు ఉండదని? సాగు యోగ్యత ఉన్న భూములకే రైతు భరోసా ఇస్తామని కూడా క్లారిటీ ఇచ్చింది.స్కీమ్ అమలుపై ప్రాథమికంగా కొన్ని సందేహాలు తెరపైకి వస్తున్నాయి. ఇందులో సీలింగ్ అంశం కూడా ఒకటిగా ఉంది. గతంలో అమలు చేసిన రైతుబంధు పథకంకింద ఒక రైతుకు ఎన్ని ఎకరాలు ఉన్నా.. పంట పెట్టుబడి సాయం అందించారు. ఎలాంటి సీలింగ్ ను కూడా నిర్ణయించలేదు. దీంతో రైతుకు ఎంత విస్తీరణంలో భూమి ఉందో.. అంతమేరకు పంట సాయం అందింది. అయితే దీనిపై అనేక వర్గాల నుంచి పలు అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ప్రస్తుతం అమలు చేయబోతే రైతు భరోసా పథకంలో సీలింగ్ ఉంటుందా..? ఉండదా..? అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. నిజానికి కేబినెట్ సబ్ కమిటీ.. జిల్లా వారీగా రైతుల నుంచి అభిప్రాయాలను కూడా సేకరించింది. అసెంబ్లీలో నిర్వహించిన చర్చలో కూడాపలు సూచనలు, సలహాలు వచ్చాయి. అయితే ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలిసింది.కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలను వెల్లడించారు.

# మాజీ ఎమ్మెల్యే తెచ్చిన నిధులతోనే నర్సంపేట పట్టణ అభివృద్ధి



నర్సంపేట: నర్సంపేట పట్టణాభివృద్ధి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే నర్సంపేట అభివృద్ధి జరిగిందని బి.ఆర్.ఎస్ మాజీ రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి అన్నారు. పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ముందు టఫ్ అండ్ కో నిధుల నుండి 40 కోట్ల రూపాయలు తీసుకొచ్చారని, ఆ నిధులతో పట్టణంలో నూతన సైడ్ డ్రైనేజీ నిర్మాణం సీ సీ రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నర్సంపేటకు మెడికల్ కళాశాల, జిల్లా ఆస్పత్రి నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశాడని కొనియాడారు.పాకాల, రంగయ్య చెరువులకు గోదావరి నీళ్లు తీసుకువచ్చి నర్సంపేట నియోజకవర్గంలో గొలుసుకట్టు చెరువులుగా ఉగాది రోజు మత్తలు పడుతున్నాయంటే అవి పెద్ది చేసిన కృషి వల్లేనని అన్నారు.సంవత్సరంలో రెండు పంటలు పండుతున్నాయని గుర్తు చేశారు....మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ... టఫ్ అండ్ కో నిధులు నుండి అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, పక్షపాత ధోరణితో కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తూ, పట్టణంలో కొన్ని వాటిలో మాత్రమే పనులు చేపిస్తున్నారని విమర్శించారు.ఒకటవ వార్డు నుండి తొమ్మిదవ వార్డు కేటాయించిన సుమారు 16 కోట్ల విలువ గల పనులను రద్దుచేసి తన సొంత ఎజెండా వ్యక్తిగత స్వార్థం కోసం అట్టి పనులను డైవర్ట్ చేయడం సరికాదని, దీన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బి. ఆర్. టీ. యూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్ ,బి. ఆర్. ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నుముద్దుల శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్లు రుద్ర మల్లీశ్వరి ఓం ప్రకాష్ ,నాగిశెట్టి పద్మ ప్రసాద్, ఎండి పాషా రాయిడు కీర్తి దుష్యంత్ రెడ్డి ,గందె పద్మా చంద్రమౌళి దేవుజు తిరుమల సదానందం, రామ సాయం శ్రీదేవి,సుధాకర్ రెడ్డి ,బాణాల ఇందిర రాంబాబు,పట్టణ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇర్ఫాన్, వార్డ్ అధ్యక్షులు బాబు, నాగిరెడ్డి, సాలన్న, దుగ్యాల రాజు దొంగల సురేష్ పెరమండ్ల ప్రభాకర్ రెడ్డి,కోటి, ఆబోతు రాజు యాదవ్ ,నాయిని వేణు,నరేందర్ రచ్చ రఘు, సాంబయ్య ,రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి, పెరమండ్ల రవి, బండి ప్రవీణ్, మేడిద శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పథకాలపై ఫీల్డ్ సర్వే..

నిజామాబాద్, , : తెలంగాణ ప్రభుత్వం మరో నాలుగు కొత్త పథకాలు ప్రారంభించేందుకు సిద్ధమైంది. నుంచి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను తీసుకురానున్నారు. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్ధిదారుల జాబితా తయారీకి ప్రభుత్వం నేటి నుంచి ఫీల్డ్ సర్వే చేపట్టనుంది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ఈ నెల 21నుంచి 24 వరకు గ్రామసభలు, డేటా ఎంట్రీ చేయనున్నారుఈ డేటా ఆధారంగా 25న తుది జాబితాకు మంత్రులు ఆమోదం తెలపనున్నారు. అనంతరం రిపబ్లిక్ డే న పథకాలను సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు అధికారులు కీలక సూచనలు ఇచ్చారు. వెరిఫికేషన్‌లో భాగంగా అధికారులు ఇండ్లకు సర్వే కోసం వస్తారని.. గ్రామ ప్రజలు అందుబాటులో ఉండాలని సూచిస్తున్నారు. (

గామ కార్యదర్శి ద్వారా ప్రజలకు ఇప్పటికే సమాచారం తెలియజేశారు. నేటి నుంచి ఈనెల 20 వరకు వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు.రైతు భరోసా పథకం కింద రైతులకు పంట పెట్టుబడి సాయం అందించనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఎకరాకు రూ.10 వేలు జమ చేయగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ. 12 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. అందుకు సంబంధించిన కసరత్తు, విధివిధానాల రూపకల్పన జరుగుతోంది. సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట పెట్టుబడి సాయం అందిస్తామని సీఎం రేవంత్ ఇప్పటికే ప్రకటించారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రాష్ట్రంలో భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఆర్థిక సాయం అందించనున్నారు. ఒక్క కుటుంబానికి ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం చేయనుండగా.. ఉపాధి హామీ పథకంలో చేసిన పని ఆధారంగా అర్హులను గుర్తించేందుకు కసరత్తు చేస్తున్నారు. న తొలి విడతగా రైతు కూలీల అకౌంట్లలో రూ.6 వేలు జమ చేయనున్నట్లు తెలిసింది. ఇక ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం చేయనున్నారు. మె?త్తం నాలుగు విడతల్లో రూ.5 లక్షల సాయం అందిచనునన్నారు. తొలి విడతలో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లను కేటాయించను న్నారు. తొలి దశలో నిరుపేదలకు అవకాశం ఇస్తామని సర్కార్ ప్రకటించింది. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయక చాలా ఏళ్లు గడుస్తున్న నేపథ్యంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. దాదాపు 30 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది.

# ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం వెంటనే ఆపాలి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి


**జోగులాంబ గద్వాల జిల్లా: ఫిబ్రవరి 4 (సూర్యదిశ) పెద్ద ధన్వాడ:** రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారులో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు.మంగళవారం సిపిఎం జిల్లా కమిటీ బృందంతో కలిసి ఫ్యాక్టరీ నిర్మాణ స్థలం వద్ద చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గత 13 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షల వద్దకు వెళ్లి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ... స్థానికంగా ఎలాంటి అనుమతులు లేకుండా పరిశ్రమ యాజమాన్యం పరిశ్రమ నిర్మాణానికి పూనుకోవడం సరైనది కాదని కనీసం గ్రామపంచాయతీ అనుమతి కూడా తీసుకోలేదని తెలిపారు. 27 ఎకరాలు భూమి పరిశ్రమ కోసం సేకరించామని చెబుతున్న యాజమాన్యం కేవలం 6 ఎకరాల 29 గుంటలకు మాత్రమే నాలా పర్మిషన్ రెవెన్యూ డిపార్ట్మెంట్ దగ్గర తీసుకున్నారని తెలిపారు.పరిశ్రమ నిర్మాణం కోసం సేకరించిన భూమికి ఆనుకుని గత ప్రభుత్వ హయాంలో దళితులకు ఇచ్చిన మూడెకరాల భూమి 156 ఎకరాలు ఉన్నదని ఆ భూమిలో దళితులంతా సాగులో ఉన్నారని పంటలు వేశారని ఆ భూమి మొత్తం కాలుష్యానికి గురవుతుందని, అలాగే 2009 సంవత్సరం వరదల సందర్భంగా చిన్నదన్వాడ గ్రామం ముంపుకు గురైన సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల కొరకు సేకరించిన భూమి కూడా పరిశ్రమకు సేకరించిన భూమికి ఆనుకుని ఉన్నదని ఇలాంటి చోట ప్రభుత్వం ఎలా అనుమతులు ఇచ్చిందని ప్రశ్నించారు. ప్రజల ఇబ్బందులను గమనించకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా పరిశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం సరైనది కాదని అన్నారు.

పరిశ్రమ ఏర్పాటు అయితే వచ్చే ఇబ్బందులు ధ్వనికాలుష్యం, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం వీటివల్ల వచ్చే దుష్పరిణామాలు ఆరోగ్య సమస్యలు వీటన్నింటినీ పరిగణలోకి తీసుకోకుండా పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం ప్రజలను విస్మరించి కేవలం పెట్టుబడిదారులకు న్యాయం చేయడం కోసమే గతప్రభుత్వ వైఖరి ఉన్నట్లుగా అర్థమవుతుందని అన్నారు. పరిశ్రమ ఏర్పాటు అయితే ఇబ్బందులు ఎదురవుతాయని తమ పచ్చటి పంట పొలాలు నాశనం అవుతాయని తుంగభద్ర నది నీళ్లు కాలుష్యం అవుతాయని రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ, చిన్న ధన్వాడ, నసనూరు, మాన్ దొడ్డి, చిన్న తాండ్రపాడు, నౌరోజీ క్యాంపు పచ్చర్ల తుమ్మిళ్ల ముండ్లదిన్నె తాండ్రపాడు గార్లపాడు తనగల తదితర గ్రామాల ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారని.ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూరు దగ్గర కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పార్లపల్లి దగ్గర నిర్మించిన ఇథనాల్ ఫ్యాక్టరీల పరిస్థితులు అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన ఈ ప్రాంత ప్రజలు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని ప్రజల ఆందోళనను పరిగణలోకి తీసుకొని పరిశ్రమ యాజమాన్యం నిర్మించ తల్లి పెట్టిన పరిశ్రమను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గ్రామాల రైతులందరూ గత నాలుగు నెలలుగా నిర్విరామంగా వివిధ రూపాలలో పోరాటాలు కొనసాగించడం అభినందనీయమని గ్రామాలలో కమిటీలు వేయడం ప్రజల ఐక్యపరచడం భవిష్యత్తు పోరాటానికి తెలిపారు. రాజకీయ ప్రలోభాలు పెట్టిన బెదిరింపులకు గురిచేసిన అదరకుండా బెదరకుండా ఐక్యంగా




పోరాడాలని పిలుపునిచ్చారు. పోలీసు అధికారులు కేసులు పెట్టి భయపెట్టే ప్రయత్నాన్ని మానుకోవాలని ప్రజాతంత్ర యుతంగా పోరాటం చేసే హక్కు ఎవరికైనా ఉంటుందని ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా పోరాడుతున్న రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని అక్రమ కేసులు పెట్టి రైతులను ఇబ్బందులు పెడితే సిపిఎం పార్టీగా వారికి అండగా నిలిచి పోరాడుతామని తెలిపారు.ఒకవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుమతులు ఇస్తూ మరోవైపు స్థానికంగా అదే పార్టీకి సంబంధించిన నాయకులు పరిశ్రమను వ్యతిరేకిస్తున్నామంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వంతో ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయించాలని అన్నారు. రైతులు చేస్తున్న దీక్షల దగ్గరికి వెళ్లి మద్దతు తెలిపిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి తో పాటు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుఏ పరంజ్యోతి రేపల్లె దేవదాసు జీకే ఈదన్న మద్దిలేటి రమేష్ రాజోలి మండల కార్యదర్శి విజయ్ కుమార్ కెవిపిఎస్ నాయకులు సామేలు,కర్ణ దినకర్, సత్య రాముడు తదితరులు ఉన్నారు.

## డా వేణుగోపాలకృష్ణ సామాజిక సేవలో 57వ సారి రక్తదానం




**నిర్మల్ జిల్లా: ఫిబ్రవరి 4.(సూర్య దిశ)నిర్మల్:** డా.వేణు గోపాల కృష్ణ సామాజిక సేవలో భాగంగా 57 వ సారి రక్తదానం చేశారు.ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో గర్భిణీ కి అత్యవసర శస్త్ర చికిత్స చే య్యాల్సి వచ్చింది.చాలా అరుదైన రక్త నమూనా ఏ నెగటివ్ కావడం వలన డా.వేణుగోపాలకృష్ణ ని సంప్రదించ గా ఆయన వెంటనే స్పందించి రక్తదానం చేశారు.స్వతహా గా శాకాహారి,అరుదైన రక్త గ్రూప్ ఏ నెగటివ్ కలిగిన డా.వేణుగోపలకృష్ణా 57వ సారి రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు.గణతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ పురస్కారం పొందిన డా.వే ణుగోపాలకృష్ణ ఇప్పటికీ 30 కి పైగా జాతీయ,రాష్ట్ర,జిల్లా అవార్డులు , ప్రేమతో నాన్న కి నంది పురస్కారాలు పొందారు.కుమారుడు వివేక్ కృష్ణ,కూతురు సుహాసిని సమక్షంలో డా.వేణు గోపాల కృష్ణ 57 సారి రక్త దానం చేశారు.

# సమగ్ర కుటుంబ సర్వే అనుకున్న లక్ష్యాలను సాధించలేక పోయింది

### -ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పోలాస నరేందర్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 04, (సూర్యదిశ) :** రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 నుండి సుమారు 50 రోజులపాటుగా రాష్ట్రంలో సమగ్ర కుటుంబ కులగణన సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. ఇట్టి సమగ్ర కుటుంబ సర్వేలో కుటుంబాల ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల, తదితర అంశాల సేకరణపై సమగ్ర సర్వే చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల సర్వే పారదర్శకంగా, పటిష్ట వంతంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా జరుగలేదనీ, ప్రభుత్వం అదర బాధరగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయిందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పోలాస నరేందర్ అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా సంబంధిత అధికారులు ఇండ్ల వద్దకు వచ్చిన సమయంలో ఉద్యోగరీత్యా, వ్యాపారరిత్య, వ్యావసాయరిత్య, ఇతరత్రా కారణాల



వల్ల ఇండ్లలో యజమానులు లేకపోవడం, డోర్ లాక్ ఉండడం, కొంత మంది సమాచారాన్ని ఇచ్చుటకు నిరాకరించడం వలన చాల కుటుంబాల వివరాలను అధికారులు సేకరించలేక పోయారని, మిస్ అయిన వారి వివరాలను, డోర్ లాక్ ఉన్న వారి కుటుంబాల వివరాలను మళ్లీ ప్రత్యేకంగా సర్వే చేసి వారందరి వివరాలను సేకరించాలని నరేందర్ ప్రభుత్వాన్ని కోరారు. మిస్ అయిన వారి వివరాలను సేకరించనిచో అసమగ్రంగా కులగణన సర్వే జరిగినట్లు అవుతుందని, బీసీ లకు అన్యాయం జరుగుతుందని నరేందర్ అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన సర్వేలో బీసీ జనాభా 52 శాతం ఉన్నదనీ, ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే లో 46 శాతం ఉండడం హాస్యాస్పదమని, మల్లి సర్వే చేసి బలహీన వర్గాలకు న్యాయం చేయాలని నరేందర్ పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు చేసిన రిజర్వేషన్లు, విద్య, ఉపాధి తదితర అంశాలపై చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ నెల 6 న వేములవాడలో జరుగనున్న జిల్లా బీసీ సాధికారిత సంఘం సమావేశంలో బీసీల సమస్యల పరిష్కారం కొరకు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని నరేందర్ అన్నారు.

# నకిలీ గల్ఫ్ ఏజెంట్ పై కేసు నమోదు అరెస్ట్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 04, (సూర్యదిశ) :** నకిలీ గల్ఫ్ ఏజెంట్ పై కేసు నమోదు చేసి మంగళవారం అరెస్ట్ చేసినట్లు తెలిపిన సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కే. కృష్ణ. ఈ సందర్భంగా సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కే.కృష్ణ మాట్లాడుతూ.. చిన్నబోనాలకు చెందిన పడిగే శంకర్, పడిగే రమేష్, కాలువ నవీన్ లు నకిలీ గల్ఫ్ ఏజెంట్ అయిన పొడపత్రం ధర్మపురి (కామారెడ్డి) అనునతడి మాటలు నమ్మి ఒక్కొక్కరు 95000 రూపాయల చొప్పున అతనికి ఇచ్చారు. కంపెనీ వీసా అని చెప్పి వారిని నమ్మించి మాల్దీవ్స్ దేశానికి పంపించగా అక్కడ వారికి చెప్పిన పని కాకుండా ఇతర సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పనులు చేయిస్తూ సరైన తిండి అకామిడేషన్ ఇవ్వకుండా ఇబ్బంది పడి అనారోగ్యానికి గురై వారు మోసపోయినట్లు వారి కుటుంబ సభ్యులకు తెలపగా చిన్నబోనాల కి చెందిన పడిగే రజిత అనునామే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడైన పొడపత్రం ధర్మపురిని అరెస్టు చేసి రిమాండ్ కి పంపారు. ఎవరు కూడా గుర్తు తెలియని ఏజెంట్లను నమ్మి, మధ్యవర్తులను నమ్మి డబ్బులు వృధా చేసుకోవద్దు, విదేశాలకు వెళ్లాలనుకునేవారు లైసెన్సుడ్ ఏజెంట్లని సంప్రదించాలి, విదేశాలకు వెళ్లేవారు ఏ పని మీద వెళ్తున్నారో వీలైతే అక్కడ ఉన్న వారిని సంప్రదించి అక్కడ అదే పని ఉందా లేదా వేరే ఇంకేమైనా పనులు జరుగుతున్నయ అని తెలుసుకోవాలి, ఆ పనికి వెళ్తున్నప్పుడు ఆ పని తమకు చేయవచ్చా లేదా కూడా ముందే చూసుకోవాలి, రిజిస్టర్ కంపెనీలకు మాత్రమే వెళ్లాలి ఆ కంపెనీని వెబ్సైట్లో ఉన్నదా లేదా



అది మంచి కంపిన కాదా చూసుకోవాలి, వర్క్ వీసా ల పైన మాత్రమే విదేశాలకు వెళ్లాలని విజిట్ వీసాల పై వెళ్లి అక్కడికి వెళ్లిన తర్వాత వర్క్ పర్మిట్ వీసా ఇస్తానంటే నమ్మి మోసపోవద్దని, వర్క్ వీసాలపై వెళ్లిన వారికి మాత్రమే సెంట్రల్ గవర్నమెంట్ నుంచి ప్రొటెక్షన్ ఉంటుందని, నకిలీ ఏజెంట్ ద్వారా వెళ్ళినట్లయితే మన యొక్క పాస్పోర్ట్ లను వారి దగ్గర పెట్టుకొని వారికి ఇష్టం వచ్చినటువంటి పనులు చెప్పుకుంటూ మనని ఇబ్బందులకు గురి చేస్తారు కావున అక్కడికి వెళ్లేముంది అన్ని విషయాలు క్షుణ్ణంగా తెలుసుకోవాలని అన్నారు. ఇంకా ఎవరైనా గల్ఫ్ బాధితులు ఉన్నట్లయితే పోలీస్ స్టేషన్ లో సంప్రదించగలరని టౌన్ ఇన్స్పెక్టర్ కే.కృష్ణ తెలిపినారు.

# ఇన్‌చార్జి పాలనతో విద్యా వ్యవస్థ కుంటుపాటు

### - రెగ్యులర్ అధికారుల నియామకం డిమాండ్
### -డివైఎఫ్ఐ హెచ్చరిక అవసరమైన చర్యలు లేకపోతే ఆందోళన

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: ప్రతినిధి ఫిబ్రవరి 04:సూర్య దిశ)** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మొత్తం ఇన్‌చార్జి అధికారులతోనే నడుస్తోంది. విద్య, మైనార్టీ, క్రీడా, గిరిజన, వెనుకబడిన తరగతుల శాఖలు సహా ప్రధాన విభాగాలు ఇన్‌చార్జి అధికారుల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. జిల్లాలో ప్రత్యేకంగా విద్యా శాఖ అధికారి లేకపోవడం విద్యావ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళ, పర్యవేక్షణ అంతగా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంది.ఇంతటి పరిస్థితుల మధ్య ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ కూడా స్పందించకపోవడం బాధాకరం. జిల్లాలో రెగ్యులర్ అధికారులు లేకుండా వివక్ష చూపడం పట్ల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) తీవ్ర ఆగ్రహం




వ్యక్తం చేసింది. తక్షణమే రెగ్యులర్ అధికారులను నియమించాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో జిల్లా కలెక్టరేట్ వద్ద నిరాహార దీక్ష సహా పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించింది.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, అధ్యక్షుడు గెడం టికనంద్, టిఎజిఎస్ జిల్లా అధ్యక్షుడు కొరెంగ మాలశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో సైబర్ క్రైమ్స్ పై అవగాహన సమావేశం

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 04, (సూర్యదిశ) :** సిరిసిల్లలోని పెద్దూరుఎంపీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ నియమ నిబంధనలు, సైబర్ క్రైమ్స్ పై మంగళవారం స్థానిక పోలీసు అధికారి వెంకటరమణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులకు 18 సంవత్సరాల దాటకుండా వాహనాలు నడపరాదని మొబైల్ లో అపరిచిత వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, ఎవరైనా ఫోన్ చేసి బెదిరిస్తే డబ్బులు పంపవద్దని ఒకవేళ డబ్బులు పోగొట్టుకున్నచో 1930 నెంబర్ కి వెంటనే ఫోన్ చేస్తే ఆ డబ్బులు రాబట్టుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. పిల్లలందరినీ ఖాకీ కిడ్స్ గా అభివర్ణిస్తూ వారందరూ యూనిఫామ్ లేని పోలీసులే అని, ఇలాంటి నేరాలను అడ్డుకోవాలని, తల్లిదండ్రులకు చైతన్యం కల్పించాలని విద్యార్థులు




అలాంటి వాటిలో మోసపోకూడదని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చక్రవర్తుల రమాదేవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్త ఓటర్ల పేర్లు వార్డుల వారీగా నమోదు చేయడం జరిగింది

### -ఎంపీడీవో కృష్ణారావు

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: బ్యూరో ఫిబ్రవరి 4 (సూర్య దిశ)** సిర్పూర్ యు: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలో నూతనంగా ఓటు హక్కు వచ్చిన కొత్త ఓటర్ల పేర్లను మ్యాపింగ్ చేసి వార్డుల వారిగా గుర్తించి ఓటర్ జాబితాలో చేర్పించడం జరిగిందని సిర్పూర్ యు ఎంపీడీవో కృష్ణారావు తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి కొత్త ఓటర్ల పేర్లు విషయమై చర్చించారు. మండలంలో నూతనంగా 182 కొత్త ఓటర్లు పేర్లు వచ్చాయని అన్నారు. పంచాయతీల వారీగా కొత్త ఓటర్ల పేర్లను మ్యాపింగ్ చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ యు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు




తొడసం ధర్మారావు,కాంగ్రెస్ నాయకులు దౌలత్ రావు, పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్చిన ఎస్సై





**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: బ్యూరో ఫిబ్రవరి 4 (సూర్య దిశ)** సిర్పూర్ యు: మండలంలోని రాఘపూర్ గ్రామానికి చెందిన ఐదుగురు బడి ఈడు(డ్రాప్ అవుట్) పిల్లలను ఎస్సై రామకృష్ణ మంగళవారం తిరిగి బడిలో చేర్పించారు.పిల్లలను బడికి పంపించకుండా ఇంటి పనులు చేయించడం నేరమని అన్నారు.అలా చేయడం వలన పిల్లలు చదువుకు దూరమై బాల కార్మికులుగా మారుతారని వారి భవిష్యత్తు నాశనం అవుతుందని తల్లిదండ్రులకు సూచించారు.చదువు వల్లనే అభివృద్ధి సాధ్యమని చదువు లేకుండా అభివృద్ధి చెందలేమన్నారు. బడిలోనే ఉండాలని ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలని అన్నారు. పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించాలని ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పిస్తుందని పేర్కొన్నారు. ఎస్ఐ రామకృష్ణ సొంత డబ్బులతో ఐదుగురు పిల్లలకు పెన్నులు, ప్యాడ్లు ఇతర సామాగ్రి అందజేశారు. ఐదుగురు పిల్లలను తన వాహనంలో తీసుకెళ్లి జైనూర్ మండలంలోని పానపటార్ ఆశ్రమ పాఠశాలలో చేర్పించారు. ఎస్సై రామకృష్ణ శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# పాము కాటుకు ఆదివాసి రైతు ఎద్దు మృతి

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: బ్యూరో ఫిబ్రవరి 4 (సూర్య దిశ)** మండలంలోని అడ్డెసార గ్రామానికి చెందిన గిరిజన ఆదివాసి రైతు కుమ్ర నాందేవ్ కు చెందిన ఎద్దు మంగళవారం పాముకాటుకు గురై మృతి చెందినట్లు అడ్డెసార తాజా మాజీ సర్పంచ్ కినక రామ్ షా తెలిపారు. ఎద్దు మృతితో రైతు నాందేవ్ చాలా నష్టపోయాడని ఆదివాసి రైతుకు ఐటిడిఎ ద్వారా అధికారులు ఆదుకోవాలని ఆయన కోరారు. ముందే పంటల దిగుబడి రాక నష్టంలో ఉన్న రైతుకు పాముకాటుతో వ్యవసాయ సాగు చేసే ఎద్దు మృతి చెందడం బాధాకరమని అయిన పేర్కొన్నారు.



# మున్సిపల్ కమిషనర్ను కలిసిన అన్నయ్యగౌడ్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 సూర్య దిశ**సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా మహమ్మద్ నియాజ్ నూతనంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయనను మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, పలువురు కౌన్సిలర్లు మైనారిటీ సంఘం నాయకులు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా సుల్తానాబాద్ పట్టణ స్థితిగతులపై అన్నయ్య గౌడ్ కమిషనర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో దున్నపోతుల రాజయ్య, రఫీక్, పుచ్చు, వసీం తదితరులు ఉన్నారు.



Printed,Published and Owned by PULLANNAGARI SANTHOSH REDDY, Printed at INDUR OFFSET PRINTERS,H.No. No.7-1-48/3, Beside Navata Transport, Mirchi Compound, Nizamabad - 503001,Telangana State and Published from H.No.7-1-48/3, Beside Navata Transport, Mirchi Compound,Nizamabad - 503001,Telangana State. Editor: PULLANNAGARI SANTHOSH REDDY, RNI.No.APTEL/2008/27350. Mobile: 9533028595, E-mail id: suriyadisha5@gmail.com